

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబరు 20, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 5880 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 74.199టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 200, ఎన్ఎఫ్సికి 300, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం100.063మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# రోడ్డు భద్రతా

### - ప్రమాదాల నియంత్రణ పై వీడియో కాన్ఫరెన్స్




**నెల్లూరు క్రైమ్, నవంబర్ 20, ప్రభాతవార్త :** రోడ్డు భద్రతా – ప్రమాదాల నియంత్రణ అంశంపై రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి అడిషనల్ డీజీపీ కెటి ఉజేలా, డిఐజి విజయరావుల నేతృత్వంలో గురువారం నిర్వహించబడిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా యస్పి డా. అజిత వేజెండ్ల ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో స్టేట్ హైవే, నేషనల్ హైవే, ఇతర గుర్తించబడిన బ్లాకు స్పాట్‌లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, చేపడుతున్న కార్యక్రమాలు, రోడ్ సేఫ్టీ పరికరాల సేకరణ వాటి ఉపయోగం, రోడ్డు భద్రతకు సంబందించి అన్ని శాఖల సమన్వయంతో సైనేజ్ బోర్డులు, లైటింగ్ సిస్టం, పెయింటింగ్ వర్క్స్, ట్రాఫిక్ కోన్స్ తదితర రోడ్డు ఇంజనీరింగ్ సంబంధిత అంశాలపై చర్చించి జిల్లా అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుర్తించిన బ్లాకు స్పాట్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, చైతన్య కార్యక్రమాలు, రోడ్ సేఫ్టీ పరికరాల సేకరణ వాటి ఉపయోగం, తదితర అంశాలను సమీక్షించారు. రోడ్డు భద్రత కోసం చేపట్టాల్సిన నియంత్రణా చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కాన్ఫరెన్‌లో యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, రూరల్ డిఎస్పి జి. శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పి గిరిధర్, కావలి డిఎస్పి శ్రీధర్, సీఐలు రామారావు, భక్తవత్సల రెడ్డి, వెంకట రెడ్డి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### - రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యం
### - ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయండి - జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 20, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. బుజబుజ నెల్లూరు నుంచి భగత్‌సింగ్ కాలనీ వరకు 9 ప్రమాదభరిత ప్రాంతా ల్లో ప్రమాదాలు జరగకుండా అన్ని నివారణ చర్యలు సత్వరమే తీసుకోవాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. జాతీయరహదారి కూడళ్ల వద్ద సైనేజ్ బోర్డులు, సోలార్ బ్లింకింగ్ లైట్లు ఏర్పాటు చేయాల న్నారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద లోపలికి వెళ్లే టప్పుడు, బయటకు వచ్చేటప్పుడు బస్సులు నిలప కుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్ పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా వీధివ్యాపారులు ఎక్కువ సమయం ఉండకుండా ట్రాఫిక్ నివారణకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. కందుకూరు, ఆత్మకూరు డివిజన్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కలెక్టర్ ఆరాతీశారు. తొలుత పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల వివరించారు. ఎఎస్పీ సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్ అండ్ బి ఎస్‌ఈ రామకృష్ణ ప్రసాద్, డిటిసి చందర్, ఎన్‌హెచ్ఎ పిడి ఎంకె చౌదరి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని, ఆత్మకూరు ఆర్‌డివో పావని, ట్రాఫిక్, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చి మున్సిఫల్ సాధారణ సమావేశం





**బుచ్చి నవంబర్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫల్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ అధ్యక్షతన సాధరణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సాధారణ సమావేశంలో మొత్తం 12 అజెండాలను ప్రవేశపెట్టగా 12 అజెండాలను కౌన్సిలర్స్ ఏకగ్రీవంగా అమోదించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ షేక్ షాహుల్ ఇష్టాను సారంగా ఫ్లెక్సులు కడుతున్నారు. అధికార పార్టీకి ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అని ప్రశ్నించగా స్పందించిన కమీషనర్ బాలకృష్ణా అటువంటివి ఏమి లేవని డివైడర్‌పైన కాని, మున్సిపాల్టీలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు కడితే భారీ జరిమానా విధిస్తామని అన్నారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవతో బుచ్చిలో ఫైర్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలియజేశారు. ఫైర్ స్టేషన్ నిర్మాణం కొరకు డంపింగ్ యార్డులో ఉన్నటువంటి చెత్తను పక్కకు తొలగించేందుకు తమ సొంత నిధులతో జెసిబిలను పెట్టించి డంపింగ్‌యార్డులో ఉంటేటువంటి చెత్తను కూడా తొలగించారని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమీషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఇస్కపల్లి హైస్కూల్ ను 2027 జూన్ లోగా అధునాతన మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుతాం : బీద రవిచంద్ర



**అల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** 6–7 కోట్ల రూపాయల నిధులతో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ఇస్కపల్లి హైస్కూల్ ను అభివృద్ధి చేయనున్నాం4 కోట్ల రూపాయల వ్యయంతో 20 గదులతో కూడిన నూతన అకడమిక్ బ్లాక్ నిర్మాణాల అనుమతి కోసం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాంఇక్కడ విద్యనభ్యసిస్తున్న 422 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 27న ఉచిత సైకిళ్లను అందించనున్నాంఇస్కపల్లి హైస్కూల్ విద్యార్థుల కోసం బి.ఎం.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 3 ఎకరాల విస్తీర్ణంలో ప్లే గ్రౌండ్, ఆడిటోరియం నిర్మిస్తాం. ఇస్కపల్లి హైస్కూల్ లో అధునాతన వంటశాల, బాల, బాలికలకు వేర్వేరు భోజనశాలల నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నాం. బీద మస్తాన్ రావు ఎంపీ నిధులతో(25లక్షలు) ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్ తరగతులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. బీద రవిచంద్ర, శాసనమండలి సభ్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి. ఇస్కపల్లి హైస్కూల్ లో మోలిక సదుపాయాలను అనేక దఫాలుగా అభివృద్ధి చేసినా ఈ ప్రాంత విద్యార్థులు మెరుగైన, నాణ్యమైన విద్య కోసం ఇతర ప్రాంతాలకు (నెల్లూరు, అల్లూరు) తరలి పోతున్నారు.

❖ ఉపాధ్యాయులు, గ్రామస్థులతో చర్చించి ప్రభుత్వ నిధులు, అనుమతులతో పాటు సొంత నిధులు వెచ్చించి ఇస్కపల్లి హైస్కూల్ ను కార్పొరేట్ స్థాయి మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. ఇస్కపల్లి హైస్కూల్ లో అధునాతన వంటశాల, బాల బాలికలకు వేర్వేరుగా భోజనశాలల నిర్మాణాలకు సహకారం అందించేందుకు నా మిత్రుడు హరి శ్రీనివాస్ (వారి తల్లిగారి పేరిట) ముందుకు రావడం హర్షణీయం. ఇస్కపల్లి హైస్కూల్ లో 20 గదుల అకడమిక్ బ్లాక్ నిర్మాణాల కోసం ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాం. రానున్న విద్యా సంవత్సరానికి 10 గదులను అందుబాటులోకి తీసుకువస్తాం. నూతన అకడమిక్ బ్లాక్ నిర్మాణ వ్యయం 4 కోట్ల రూపాయలను ప్రభుత్వం భరించని పక్షంలో జన్మభూమి విధానంతో (ప్రభుత్వం ప్రజల ఉమ్మడి సహకారం) లేదా సొంత నిధులతో నిర్మిస్తాం. విద్యార్థుల ఆటస్థలం కొరకు కేటాయించిన 3 ఎకరాలకు (సాల్ట్ డిపార్ట్మెంట్ భూమి) గత 15 ఏళ్లుగా రెవెన్యూశాఖ ఆమోదం లభించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేడు అనుమతులు మంజూరు కావడం శుభపరిణామం.

❖ ఇస్కపల్లి హైస్కూల్ ను మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దేందుకు గత కలెక్టర్ ఆనంద్ గారు ప్రత్యేక డైరెక్టర్ (కన్సల్టెంట్) ను నియమించి ప్రత్యేక శ్రద్ధ వహించారు, ప్రస్తుత కలెక్టర్ హిమాన్షుశుక్లా పూర్తిగా సహకారం అందిస్తున్నారు.

❖ ప్రభుత్వ అనుమతులతో, మిత్రుల సహకారంతో 2027 జూన్ లోగా అన్ని హంగులతో కూడిన కార్పొరేట్ స్థాయి మోడల్ స్కూల్ ను ఇస్కపల్లి లో నిర్మించేందుకు శక్తివంచన లేకుండా శ్రమిస్తాం. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర ,పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్, హైస్కూల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 8 మంది పేకాటరాయుళ్ళు అరెస్ట్



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 20, ప్రభాతవార్త :** నగరంలోని మాగుంట లేఔట్‌లోని ఓ ప్రముఖ లాడ్జిలో పేకాట ఆడుతున్న 8 మందిని దర్గామిట్ట సీఐ కల్యాణ రావు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 56,160 లు నగదు, 8 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లాడ్జిలలో తరచూ తనిఖీలు చేపట్టడం జరుగుతోందని, అసాంఘిక కార్యకలాపాలకు గదులను అద్దెకు ఇవ్వొద్దని లాడ్జిల నిర్వాహకులను సీఐ హెచ్చరించారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వెలసియున్న సాయి బాబాకు గురువారం విశేష పూజలు నిర్వహించారు. మల్లు జ్ఞాన కుమార్ పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకం, అర్చనలు అర్చకులుచే అత్యంత వైభవంగా చేశారు. భజన భక్త మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించి పల్లకి సేవ, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా మల్లు రోశయ్య, ఉమా కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

# దేశంలో రక్తకొరత నివారించేందుకు యువత కృషి చేయాలి



**కావలి, నవంబర్ 20, ప్రభాతవార్త :** దేశంలో రక్తకొరత నివారించేందుకు యువత కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలియజేశారు. కావలి రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ నందు గురువారం అజ్ఞాత రక్తదాత స్వర్గీయ ఆదినారాయణ రెడ్డి స్మారక పురస్కార ప్రధానోత్సవం జరిగింది. కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు ప్రపంచంలోనే అత్యధిక జనాభా, యువత ఉన్న భారతదేశంలో రక్తకొరత ఏర్పడడం బాధాకరం అని అయన అన్నారు. రెడ్ క్రాస్ వంటి రక్తదానాన్ని ప్రోత్సాహించే సంస్థలకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందించడంతో పాటు, రక్తదాతలకు రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు ఇచ్చి ప్రోత్సాహించాలని అయన వివరించారు. డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు, ప్రాణదాతలైన రక్తదాతలను ప్రోత్సాహించేందుకు ఈ సంవత్సరం నుండి అజ్ఞాత రక్తదాత కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి పేరుతో విశిష్ట రక్తదాత పురస్కారం ప్రారంభించామని ఈ పురస్కారాన్ని ప్రతీ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ రక్తదాతకు అందజేస్తామని తెలియజేశారు. ఈ సంవత్సరం జిల్లాలో అత్యధిక సార్లు రక్తదానం ( ప్లేట్ లెట్స్, ప్లాస్మా మినహాయించి ) చేసిన కోవూరుకు చెందిన దేవిరెడ్డి సురేష్ రెడ్డిని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. స్వర్గీయ ఆదినారాయణ రెడ్డి కుమారుడు, రక్తదాత అయిన కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవి ప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరి నారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్న కుమార్, నల్లిపోగు ప్రణీత్, జనిగర్ల మనోహర్, నెల్లూరు రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ కాలికి శ్రీహరి రెడ్డి, గోసల గోపాల్ రెడ్డి, పూనూరు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లిపాలెం ఉప్పటేరుపై వంతెన పున : నిర్మాణంకు నిధులు కేటాయించాలి

### - ఇరిగేషన్ మంత్రిని కోరిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**కోవూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని సముద్రతీర గ్రామాలైన గంగపట్నం, పల్లిపాలెం, మైపాడు గ్రామాలను అనుసంధానం చేసే పల్లిపాలెం ఉప్పుటేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి .. ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో భేటీ సందర్భంగా నియోజకవర్గ సాగునీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లిపాలెం ఉప్పుటేరుపై వంతెన పున:నిర్మాణంకు 14.60 లక్షల అంచనాతో వేసిన వివరాలను మంత్రికి అందజేయడం జరిగిందన్నారు. 2021లో వచ్చిన నివార్ తుపాన్ కారణంగా వంతెన ధ్వంసమైన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ వరదల్లో బ్రిడ్జి కొట్టుకుపోగా పొలాలకు వెళ్లే రైతులు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పై మూడు గ్రామాల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. అదేవిధంగా కనిగిరి రిజర్వాయర్ షట్టర్లు, సదరన్ చానెల్, ఈస్టర్న్ చానెల్‌లలో దెబ్బతిన్న షెట్టర్ల మరమ్మతులుకు కూడా నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్రనాయుడు, టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# సహకార సంఘాల ద్వారా ప్రజలకు అనుకున్న స్థాయిలో సేవలు

### - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 20, ప్రభాతవార్త** సహకార సంఘాల సభ్యుల మధ్య మంచి అవగాహన ఉన్నప్పుడే సహకార సంఘాల ద్వారా ప్రజలకు అనుకున్న స్థాయిలో సేవలు అందించవచ్చు అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు2025 ముగింపు సందర్భంగా సహకార శాఖ ఆధ్వర్యంలో తిక్కన ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ సహకార సంఘాలు వారి సభ్యుల మధ్య సరి అయినా అవగాహనతో సేవా దృక్పథంతో పాటు ఆ ప్రాంత సమస్య గుర్తించి దాని పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అప్పుడే సొసైటీలు బలోపేతం అవుతాయని ఆయన అన్నారు. సహకార సంఘాలలో వ్యక్తిగత అభిప్రాయాలకు తావు ఇవ్వకుండా అందరూ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలన్నారు. ఒక్కొక్క ప్రాంతంలో ఒక సమస్య ఉంటుందని ప్రాంతాలను బట్టి సహకార సంఘాలు సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజలకు మేలు చేయాలన్నారు. సహకార సంఘాలకు సంబంధించి ప్రతి ఆరు నెలలకు గాని మూడు నెలలకు గాని సమావేశం ఏర్పాటు చేసుకోవడంతో పాటు వచ్చిన ఆదాయాన్ని సభ్యులందరికీ సమపాళ్లలో పంచవలసిన అవసరం ఉందన్నారు. చేసే పని ఏదైనా నాణ్యతగా ఉండాలని ఆయన అన్నారు. సహకార సంఘాల పరిధిలో పనిచేసే రైతులందరూ ఒక ఉపయోగపడే కారణంతో పనిచేయాలన్నారు. అప్పుడే సహకార సంఘాలు మూమెంట్ ముందుకు వెళుతుందని అభిప్రాయపడ్డారు. గ్రూపులు ఏర్పడేటప్పుడు మొదటినుంచి సరైన పునాదితో ఏర్పడాలని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి ప్రతి మనిషికి అభిప్రాయాలలో పనులలో వ్యత్యాసం ఉంటుంద వాటిని గుర్తించి సేవలు చేయాలని ఆయన అన్నారు. సహకార సంఘాలలో చైతన్యం స్వాతంత్రం వచ్చిన తర్వాత బలపడిందని దానికి ముందు విదేశీ పరిపాలనలో 200 సంవత్సరాల గడిచిపోయాయని ఆయన అన్నారు.

**జిల్లా కోఆపరేటివ్ అధికారి గురప్ప మాట్లాడుతూ**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నవంబర్ 14 నుంచి 20 వరకు ఆకార వారోత్సవ నిర్వహించడం జరిగిందన్నారు. ఐక్యరాజ్యసమితి సూచనలు మేరకు 2025 సంవత్సరాన్ని సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందన్నారు. ఒక వ్యక్తి గౌరవప్రదమైన జీవనాన్ని గడపాలంటే సహకార సంఘాల కృషి ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఎరువులు పంపిణీలో సహకార సంఘాలు కృషి చేశాయని తెలిపారు. దేశం మొత్తం మీద 8.50 లక్షల సహకార సంఘాలు ఉన్నాయన్నారు. కేరళ రాష్ట్రం పేదరిక రహిత రాష్ట్రంగా గుర్తించడానికి కారణం సహకార సంఘాలు అనిబ్ఆయన తెలిపారు. రాజ్యసమితి 2012లో ఒకసారి అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందన్నారు. డిసిసిబిలు, పీఏసీలు, సహకార సంఘ సొసైటీలు సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా, అత్యుత్తమ సేవలు అందించిన సహకార సంఘాలు, సహకార శాఖ సిబ్బందికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈఒ లు, డివిజనల్ అధికారులు, సహకార సంఘాల ప్రెసిడెంట్లు తదితరులు హాజరయ్యారు.

# ఎక్సైజ్ ఆకస్మిక తనిఖీలు - 19 కిలోల గంజాయి.. మహిళ అరెస్టు





**కోవూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :** ఇటు ప్రభుత్వం ఎన్ని కట్టడిలు చేస్తున్నా ప్రత్యేకంగా ఈగల్ టీమ్ ఏర్పాటు చేసినా గంజాయి మాత్రం యథేచ్ఛగా రవాణా అవుతూనే ఉంది. తాజాగా మధురైకి చెందిన మణి మేఘలా అనే మహిళ 19 కిలోల గంజాయి అక్రమంగా తరలిస్తూ గురువారం కోవూరు ఎక్సైజ్ అధికారులకు దొరికిన సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం కలిగించింది. జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు గురువారం కోవూరు ఎక్సైజ్ సీఐ కిషోర్, ఎస్సై , తన సిబ్బందితో కలిసి ఇనమడుగు సెంటర్‌లో ఉండగా.. ఓ మహిళ బ్లూ సూట్‌కేస్ పట్టుకుని అనుమానంగా కనిపించింది. ఈ మేరకు ఆమెను ప్రశ్నించగా సూట్‌కేసులో గంజాయి ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆమెను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఒడిస్సాలోని రాయఘడ్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఈ గంజాయిని తీసుకుని మధురై పరిసరాల్లో అమ్మడానికి తీసుకెళ్తున్నట్లు ఈ సందర్భంగా విచారణ లో తెలిపిందన్నారు. ఈ సూట్‌కేసులో మొత్తం 5 ప్యాకెట్లు గంజాయి ఉందని, ఈ 19 కిలోల గంజాయిని సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా గంజాయి, అక్రమ మద్యం షాపులు, నిషేదిత పదార్థాలు ఉంటే 9440902524 అనే నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి వంటి నిషేదిత పదార్థాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇవి సేవిస్తూ ఇటు ఆరోగ్యానికి, అటు సమాజానికి తీవ్రమైన హాని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై, పోలీసులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో గ్రామ కమిటీలు ఏర్పాటు



**కలిగిరి, నవంబర్20, ప్రభాతవార్త;** ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ గురువారం నుండి కలిగిరి మండలంలో పర్యటిస్తున్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యేకి ప్రజలనుంచి అర్జీలు వస్తున్నాయి.' ప్రజలతో కాకర్ల 'అనే కార్యక్రమంలో భాగంగా మండలంలో విస్తారంగా కాకర్ల పర్యటిస్తున్నారు. గ్రామాలలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు పోతున్నారు. అదేవిధంగా గ్రామ స్థాయినుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలనే సంకల్పంతో గ్రామాలలో తిరుగుతూ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం కలిగిరి మండలంలోని పోలంపాడు, ఏపినాపి, రావులకొల్లు, తూర్పు దూబగుంట గ్రామాలలో పర్యటించిన కాకర్ల సురేష్ ఆయా గ్రామాలలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. తమ గ్రామానికి వచ్చిన తమ నేతకు ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాకర్ల అభిమానులు భారీ ఎత్తున స్వాగత సత్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుబిజ్జం క్రిష్ణారెడ్డి, బొల్లినేని రామారావు, చీమల తాతయ్య, బాసిం నరిశిహులు నాయుడు, వేళ్ల నరేంద్ర, వరప్రసాద్, పూసాల అక్కపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సమావేశం



**నెల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త-వైద్యం :** జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సమావేశం గురువారం జిల్లా కేంద్ర గ్రంధాలయంలో నిర్వహించారు. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాయ్య, క్రెడాయి చైర్మన్ డి.రామకృష్ణ, జిల్లా సైన్స్ వేదిక అధ్యక్షులు ఎం.సతీస్ కుమార్ హాజరై ఈ వారం రోజులలో వివిధ విజ్ఞాన దాయక పోటీలలో విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్బంగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ జిల్లాలోని అరవై ఒక్క శాఖా గ్రంధాలయాలు, గ్రామీణ గ్రంధాలయాలలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వీటిలో జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు గ్రంధాలయాలకు వెళ్లడం ఒక అలవాటుగా మార్చుకొన్నపుడు పోటీ పరీక్షలలో విజేతలు కావడం సులువవుతుందని తెలి పారు. అలాగే ఎమ్మెల్సీ రాధయ్య జిల్లా కేంద్ర గ్రంధాలయానికి యాభై పుస్తకాలు బహుకరించారు. మరొక అతిధి శ్రీరామకృష్ణ జిల్లా కేంద్ర గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు అవసరం అగు కాంపిటీటివ్ బుక్స్ సమకూర్చనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. చివరిగా జిల్లా కేంద్రం గ్రంధా లయం ఉప గ్రంధపాలకురాలు విద్యార్థినీ, విద్యార్థులను వివిధ పోటీలకు పంపించినందుకు ఆయ స్కూళ్ల ఉపాధ్యాయులకు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంధాలయ సిబ్బంది మంజుల, ఈశ్వరమ్మ, సుజాత, మంజులత, ప్రసాద్, కృష్ణయ్య, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అమీబా వైరస్‌పై అప్రమత్తత అవసరం



**నెల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త - వైద్యం :** కేరళలో అమీబా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతుండడం ఈ వైరస్ మెదడును తినేస్తూ అక్కడి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న నేపధ్యంలో కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పందించింది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని హెచ్చరిక జారీ చేసింది. దీంతో నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమ య్యారు. గురువారం దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ నిఘా విభాగం అధికారి డాక్టర్ భాస్కర్ జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితర వైద్య సిబ్బంది, అయ్యప్ప మాలధారణ భక్తులకు అమీబా వైరస్‌పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో అయ్యప్ప మాల ధారణ భక్తులు రెండు లక్షలకు పైగా ఉంటారు. వీరందరికి పడి పూజ సమయంలో ఈ వైరస్‌పై అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు. కేరళకు వెళ్లి స్నానం చేసి భక్తులు ముక్కు మూసుకొని స్నానం చేయాలని అందుకు తగిన జాగ్రత్తలు తెలపాలన్నారు. కలుషిత నీటిలో స్నానం చేసే సమయంలో అమీబా వైరస్ శ్వాస నాళంలోకి ప్రవేశించి వ్యాధికి కారణం అవుతుందన్నారు. జ్వరం, వాంతులు, తల తిరగడం, తలనొప్పి, మానసిక స్థితి కోల్పోవడం మూర్ఛ తదితర లక్షణాలు కనిపిస్తాయని, ఈ వ్యాధికి గురైన వారికి అత్యవసరంగా చికిత్స అవసరమవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రెఫర్ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## నిరంతర శ్రామికుడు మంత్రి నారాయణ



**నెల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు సిటీ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగూరు నారాయణ కృషి చేస్తున్నారని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ తెలిపారు. ముందు జాగ్రత్తల్లో భాగంగా పూడిక తీత పనులు చేపట్టడం వల్లే ఇటీవల కురిసిన వర్షాలకు ముంపునీరు సాఫీగా వెళ్లిందని వెల్లడించారు. 42 డివిజన్లో కాలువ సిల్ట్ తీసే కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ సిల్ట్ తీసే మున్సిపల్ కార్మికులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అటు అమరావతి ఇటు నెల్లూరును రాష్ట్రంలో నెంబర్ వన్ స్థాయి వచ్చే విధంగా మంత్రి నారాయణ చేస్తున్న కృషి ఎనలేనిదని తెలిపారు. మంత్రి నారాయణ నిరంతర శ్రామికుడని ఆమె మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ తెలిపారు. ఇటువంటి వర్షాభావం కలిగిన ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా కాలువలు నీరు పారే విధంగా ముందస్తు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. నెల్లూరు నగర వ్యాప్తంగా జరుగుతున్న పలు పాఠశాలలను చూస్తే ఎంతో ఆనందంగా ఉందని నెల్లూరు ప్రజలకు మంత్రి నారాయణ చేస్తున్నటువంటి అభివృద్ధిని ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన ఎమ్మెల్యేగా మంత్రిగా ఉండడం మా అదృష్టం అన్నారు. ఎటువంటి సమస్యలు వచ్చినా తమ వద్దకు వస్తే శాశ్వత పరిష్కారం అందించే విధంగా కృషి చేస్తామని అనురాధ అన్నారు. టీడీపీనాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా విధ్యార్థులకు బహుమతులు ప్రధానం



**కలిగిరి, నవంబర్20, ప్రభాతవార్త;** 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు కలిగిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. కలిగిరిలోనిశాఖ గ్రంధాలయంలో 17నుండి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. పైపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం బహుమతుల ప్రధానం కావించారు. కలిగిరి గ్రంధాలయ శాఖాధికారి ఆత్మకూరు సురేద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోటీలలో గెలుపొందిన కలిగిరిలోని పాఠశాల విద్యార్థులకుమ న్యాయ నిర్తేల ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

## పరిహారం పంపిణీలో పక్షపాతం



**వింజమూరు, నవంబర్20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కురిసిన హుదూద్ తుఫాన్ వల్ల ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉచిత బియ్యం సరుకుల పంపిణీ చేసిందని ఆ సమయంలో పంపిణీలో పక్షపాతం జరిగిందని బీసీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం కాలనీ వాసులు తహసీల్దార్‌ను కలిసి పరిహారం పంపిణీ విషయంపై జరిగిన విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వింజమూరు పంచాయతీ పరిధిలో సుమారు 300 పై చిలుకు చేనేత కుటుంబాలు నివసిస్తున్నాయని ఇటీవల కురిసిన హుదూద్ తుఫాన్‌తో నేతన్నలు ఉపాధి కోల్పోయి పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొంత మంది నేత నాయకులుగా చెప్పుకుంటూ ప్రభుత్వం అందించిన పరిహార పంపిణీ విషయంలో వారి కుటుంబ సభ్యులకు వారి బంధువులకు పరిహారం ఇప్పిచ్చారే తప్ప నిజమైన వారికి పరిహారం అందలేదన్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి అర్హులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## కార్తీకమాసం ముగింపు సందర్భంగా రుద్రాభిషేకం



**బిట్రగుంట నవంబర్ 20 ప్రభాతవార్త:**బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ రామిస్వామి పాలెం గ్రామంలో కార్తీక మాసం ముగింపు సందర్బంగా గురువారం శ్రీ జ్ఞాన ప్రసున్నాంబ సమేత శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు అర్చకులు వేదగిరి ఆంజనేయ వరప్రసాద్ వేదగిరి నరేష్లచే రామలింగేశ్వర స్వామికి సామూహిక రుద్రాభిషేకం జరిగినది . ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల. రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పోగొట్టుకున్న బంగారు వాచ్ ని అందజేసిన ఆలయ సిబ్బంది



**కావలి, నవంబర్ 20, ప్రభాతవార్త:**భక్తురాలు చాము ండేశ్వరి పోగొట్టుకున్న వాచ్ ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ సూచనలతో ఆలయ సిబ్బంది అంద జేయడం జరిగింది. కార్తీక మాసం నాలుగో సోమవారం భక్తుల తో కావలి పాత ఊరు శివాలయం రద్దీగా ఉండడంతో ఉదయం సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో ఒక భక్తురాలు చేతికున్న బంగారు వాచ్ పోగొట్టుకోవడం జరిగింది. ఆలయంలో సేవ చేస్తున్న పోలు వెంకటేశ్వర్లు స్వామికి బంగారు వాచ్ కనిపించగా ఆలయ ఈవో ఆరవ రాధాకృష్ణకు అందజేయడం జరిగింది. ఆయన వారి సిబ్బందితో మైక్ లో అనౌన్స్మెంట్ చేయించడం జరిగింది. భక్తులు ఎవరు కూడా రాకపోవడంతో దాన్ని బీరువాలో భద్రపరచడం జరిగింది. గాయత్రి నగర్ చెందిన చాముండేశ్వరి అనే భక్తురాలు నావాచ్ పోయిందని గుడిలో ఆలయ సిబ్బందిని గురువారం అడగగా మా దగ్గరే ఉంది తీసిపెట్టాము దాని వివరాలు తెలియజేయమని అడగగా దానికి సంబంధించిన వివరాలు చూపించిన అనంతరం ఆలయ ఈవో సూచనలతో సిబ్బంది సమక్షంలో ఆ భక్తురాలికి 14 గ్రాములు కలిగిన సుమారు రెండు లక్షల రూపాయలు విలువగల బంగారు వాచ్ ని భక్తురాలికి అందించడం జరిగింది. భక్తురాలు ఆనందంతో ఈవోకి వారి సిబ్బందికి వాచ్ ని అందజేసిన భక్తుడు పోలు వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వయోవృద్ధులకు రక్షణ చట్టంపై అవగాహన



**కావలి, నవంబర్ 20, ప్రభాతవార్త:** కావలి మం డల న్యాయ సేవాధికారిక సంస్థ చైర్మన్ ఎ.గీత వాణి ఆదేశాల మేరకు కావలి రూరల్ మండలం, ఆముదాలదిన్నె గిరిజన కాలనీ నందు గురువారం వయోవృ ద్ధులకు రక్షణ చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి మండల లీగల్ నెంబర్ న్యాయ వాది ఐ.సాయిప్రసాద్, లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి లు పాల్గొని వయోవృ ద్ధుల కు రక్షణ చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడారు వయోవృద్ధులను, తల్లిదండ్రులను తమ పిల్లలు నిర్లక్ష్యం చేసిన, లేదా వారి ఆస్తులను అక్రమంగా పొందిన వారిని అనాధలు చేసిన వారిపై వయోవృద్ధుల రక్షణం చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలియ జేశారు. ప్రభుత్వాలు విధిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచాలని కోరారు. వృద్ధులు మండల న్యాయసేవాధికారిక సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని తెలియ జేశారు. కాలనీలో వున్న పిల్లలు అందరిని బడికి పంపించాలిఅని సమాజంలో గౌరవంగా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యలంపల్లి రమణయ్య, వెంకమ్మ, యల్లంపల్లి చెంచమ్మ, శాంతమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు బిక్ష దాతగా మహేష్ బాబు



**రాపూరు, నవంబరు19ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీ మహా విష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో మండల కాల అన్నదాన కార్యక్రమంలో బాగంగా 36వ రోజైన గురువారం అయ్యప్ప స్వామి, గోవింద స్వామి, శివ స్వామి మాలాధరణ చేసిన స్వాములకు, మధ్యాహ్న బిక్ష దాతగా తిరుపతి జిల్లా, పల్లాంపేట గ్రామానికి చెందిన గొట్టిగంటి మహేష్ బాబు, ధర్మపత్ని మహే శ్వరీలు వ్యవహరించారు. కార్తీక మాసం సందర్బంగా ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ప్రతి రోజు ఆలయంలో గణపతి హోమం, సాయంత్రం అకాశ ధీపం ప్రజ్వలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంభం వద్ద అకాశ దీపం పెట్టారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహిం చారు. ఈ బిక్ష కార్యక్రమానికి ఉభయకర్తలుగా తిరుపతి జిల్లా, పల్లాంపేట గ్రామానికి చెందిన గోట్టిగంటి మహేశ్వర బాబు, ధర్మపత్ని మహేశ్వరీ, తనూజ, తేజశ్వర్, షణ్ముక ప్రియలు వ్యవహరించారు. పలువురు అయ్యప్ప, గోవింద, శివ స్వాములు, భక్తులు తదితరులు స్వామి వారి భిక్ష స్వీకరించారు. స్వాములకు భిక్ష దాతలకు ఆలయ అర్చక స్వామి రాము మిశ్ర స్వామి వారి తీర్థ ప్రసాదాలను, వేదమంత్రాలతో అశీర్వచ నాలు ఆందజేశారు.

## వీఆర్ఏలతో రాత్రిపూట డ్యూటీలు వేయడం అన్యాయం



**ఉదయగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో వీఆర్ఏలు పని చేస్తున్నారని, వారిని రాత్రిపూట కొన్ని ఎమ్మార్వో ఆఫీసులకు అనాధరైజేషన్‌గా వాచ్‌మెన్‌గా విధులు నిర్వహించమని ఆదేశాలు జారీ చేయడం సరైంది కాదని వీఆర్ఏ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు దుర్గయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోశాధికారి వర్కింగ్ ప్రెసిడెంట్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 46 మండలాలు ఉన్నాయని అన్ని గ్రామాల్లో, మండలాల్లో పట్టణాల్లో గ్రామ సేవకులు పని చేస్తున్నారని తెలిపారు. పని చేస్తున్న వీరికి తక్కువ వేతనాలు, ఎక్కువ శ్రమ రూపంలో ఉందని ఆరోపించారు. అర్హులైన వారందరికి వాచ్‌మెన్, అటెండర్, డ్రైవర్, వీఆర్వో తదితర ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కానీ ప్రమోషన్లు లేకుండా అనాధరైజేషన్‌గా వాచ్‌మెన్‌లాగా పని చేయమని ఆదేశాలు జారీ చేయడం సరైంది కాదన్నారు. ఏదైనా జరగరానిది జరిగినప్పుడు వీఆర్ఏలు బలి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక రాత్రి పూట వేస్తున్న డ్యూటీలను రద్దు చేయాలని జిల్లా అధికారులను విజ్ఞప్తి చేశారు. కనుక వీటిపైన జిల్లా అధికారులు విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి వీఆర్ఏ సంఘం అధ్యక్షులు దుర్గయ్య, షేక్ షరీద్ సాహెబ్, షేక్ హుస్సేన్ భా, ఈ లింగయ్య శేషయ్య, పురుషొత్తం, అరబ్, నాగేంద్ర, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొరుగువారి హక్కుల దేశవ్యాప్త ఉద్యమం



**కావలి, నవంబర్ 20, ప్రభాతవార్త:**జమాఅతె ఇస్లామీ హింద్ కావలి శాఖా ఆధ్వర్యంలో కావలి అధ్యక్షులు మహబుబ్ బాషా అధ్యక్షతన దేశ వ్యాప్తంగా నవంబర్ 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న పొరు గువా రిహక్కుల యజమానికి సంబంధించిన పోస్టర్ల ను, కరపత్రాలను గురువారం కావలిపట్టణం నందు ఉద్యమ కన్వీనర్ జనాబ్ సయ్యద్ జిలాని భాష చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడారు కుంచించుకు పోతున్న మానవ సంబంధాలు పెంపొందించుటకు, ఏకాంత జీవితానికి అలు వాటు పడుతున్న ప్రజల్లో పరస్పర మానవ సంబంధాలు పెంచుటకు, ప్రజలలో సామాజిక చింతన కలిగిం చుటకు జమాఅతె ఇస్లామి హింద్ దేశ వ్యాప్తంగా పొరుగువారి హక్కుల ఉద్యమాన్ని నిర్వహి స్తుందని తెలియజేశారు. ఇరుగుపొరువారితో ససంబ ంధాలు, ఇచ్చిపుచ్చుకునే పూర్వ సాంప్ర దాయాలు పరస్పర సహాయసహకారాలు, అన్యోనతలు కలిగించుటకు వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ప్రజల్లో తీసుకుని పోవడం జరుగుతుందని తెలియజేశారు. ఖుర్ఆన్ తాకీదు చేసిన ప్రవక్త ప్రవచనాల్లో ఉద్బోదించిన పొరుగు వారి హక్కులు బాధ్యతగా స్వీకరించమని ముస్లిం సమాజాన్ని కోరుతామని తెలియజేశారు. తమ చుట్టుపక్కల ఉన్న అన్ని మతాల వారితో నిష్కల్మష సంబ ంధాలు కలిగిస్తామని తెలియజేశారు. ఇరుగు పొరుగు వారితో కలిసి ఉండటం ఐక్యతకు నిదర్శనం అన్నారు. అధ్యక్షులు మహబుబ్ బాషా మాట్లాడారు స్థానికంగా ప్రతీ ఏరియాలో మరియు కళాశాలల్లో, పాఠశాల ప్రాంగణాల్లో పొరుగువారి బాధ్యతలు గుర్తు చేస్తామని తెలియ జేశారు. శుక్రవారం ప్రసం గాల్లో, కార్నర్ మీటి ంగుల్లో పొరుగవారి హక్కులు, సంబంధ బాంధవ్యాల ఆవశ్యకత వివరిస్తా మన్నారు. ఈకార్యక్రమంలో జమాత్ సభ్యులు, కార్యకర్తలు మహమ్మద్ ముస్లిం, బాషా, చాంద్ బాషా, ఫాతిమ, నూర్‌జహాన్, బుష్రా పాల్గొన్నారు.

## పంట సాగు పై అవగాహన కల్పించిన సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతి దేవి



**పొదలకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** పొదలకూరు మండల పరిధిలోని మొగళ్ళూరు, చిట్టెపల్లి గ్రామాలలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతి దేవి క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ప్రస్తుతం సాగు లోని మినుము, జొన్న పచ్చి శనగ పంటలను పరిశీలించారు. ప్రస్తుతం పంట పై చిత్త పురు గులు తెల్లదోమ ఉన్నందున వాటి నివారణకు క్లోరోపైరిపాస్ 2 ఎంఎల్ లేదా ఎసిపెట్ 1 గ్రాము వేప నూనెతో కలిపి పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు. అదే విదంగా పొదలకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సురేఖ అంతర పంటగా, రక్షణ పంటలుగా జొన్న, బంతి మొక్కలు వేసుకోవటం వలన రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గుతుంది అని ఆమె రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ , డిఆర్‌సి ఏఓ చక్రవర్తి, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు వెంకటేశ్వర్లు, రాధయ్య తదితరులు ఉన్నారు.

## పుస్తక పఠనం అలవాటు చేసుకోండి తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, నవంబరు 20 ప్రభాతవార్త:** చిన్నతనం నుండి విద్యార్థినీ విద్యార్థులు మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే గొప్ప వ్యక్తులు అవుతారని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు పంచా యతీ లో ఉన్న గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 తేదీ నుండి 19 వరకు విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు లైబ్రేరియన్ కె.రాజేశ్వరి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీ ల్దార్ స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి చదువుకో నుట వలన ఉన్నతమైన స్థితికి చేరుకుంటారని తెలిపారు. అదేవిధంగా ఒక మంచి పుస్తకం మంచి మిత్రునితో సమానమని విద్యార్థులకు తెలియజేశారు. చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకుంటే గొప్ప వ్యక్తులు అవుతారని దానికి ఉదాహరణ తానే అన్నారు. చిన్నతనం నుంచే చాలా పుస్తకాలు చదువుతూ ఎన్నో కథలు రాశాను పుస్తకాలే నాకు మంచి నేస్తాలని, మంచి పుస్తకాలు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్స్ అతిథుల చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది. అనంతరం విద్యార్థులచే జాతీయగీతం ఆలపించి విజయ వంతంగా జరిగిన 58 వారోత్సవాలు ముగింపు పండుగ వాతావరణంలో వేడు కగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వీఆర్వో శ్రీనివా సులు, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కలువాయమ్మ ఆలయంలో దేవి మూల మంత్ర హోమాలు



**కలువాయి నవంబర్ 20 ప్రభాతవార్త :** కలువాయి గ్రామ దేవత శ్రీ కలువాయమ్మ దేవస్థానం నందు గురువారం అమావస్య సందర్బంగా దేవి మూల మంత్ర హోమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఇందులో భాగంగా మహాగణపతి నవగ్రహ మృత్యు ంజయ, గ్రామ దేవత, మూల మంత్ర హోమాలతో పాటు శ్రీ గౌరి దేవి మూల మంత్ర హోమాలను నిర్వహించారు. ప్రతి మాసం అమావస్యనాడు అమ్మవారి సన్నిధి నుండి దేవి మూల మంత్ర హోమాలను గ్రామ సుభిక్షం కోసం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని యజ్ఞశ్వేరుడ్ని దర్శించుకొని గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చల్లా రత్నయ్య, ధనమ్మ, దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



**విడవలూరు, నవంబర్20ప్రభాతవార్త:** 58వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు భాగంగా విడవలూరు గ్రంధాలయంలో జరిగిన వారోత్సవాలో భాగంగా క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు లైబ్రేరియన్ నిరూప ఆధ్వ ర్యంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి గ్రంథాలయంలో మంచి పుస్తకాలను జ్ఞానోదయం కోసం ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి విద్యార్థి గ్రంథాలయముకు వచ్చి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, శేఖర్, సురేంద్ర, నాగేశ్వరరావు, మస్తాన్, బాలబ్రహ్మం, విజయ్ కుమార్, సీనయ్య, జడ్పీ హైస్కూల్ లైబ్రేరియన్ వాణి, అక్షర స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాసులు, వెంకటాచలం పాల్గొన్నారు.

## కూలిపోలియన పొదలకూరు - రాపూర్ ఆర్ అండ్ బి రోడ్డు కల్వర్టును పరిశీలించిన మాజీ మంత్రి



**పొదలకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో పొదల కూరు మండలంలో దేగపూడి రాజుపాళెం ఎస్టీ కాలనీ వద్ద పొదలకూరు - రాపూరు ఆర్అండ్‌బి రోడ్డు కల్వర్లును స్థానిక ప్రజలతో కలిసి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం పరిశీ లించారు. కాకాణి రాకతో దేగపూడి గ్రామ ంలో మహి ళలు, ఎస్టీ కాలనీ మహిళలు తరలివచ్చి ఆప్యా యత తో కాకా ణిని పలుకరించి తమ అభిమానాన్ని చాటు కున్నారు. తమ పొలాలు పండిం చుకు నేందుకు అధికారికంగా ఆయకట్టులో చేర్చి శాశ్వత ప్రాతిపదికన నీరం దించి నందుకు జీవిత కాలం రుణపడి ఉంటామంటూ రైతులు స్పష్టంచేసారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ పొదలకూరురాపూరు రహదారి రోడ్డు నెల్లూ రు జిల్లాను తిరుపతి కడప జిల్లాలకు కలిపే అతి ప్రధానమైన రహదారి అని అన్నా రు. పొదలకూరు రాపూరు రహదారిలోని కల్వర్టు హఠాత్తుగా కూలిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఆర్ అండ్ బి అధికారులు తాతా ్కలిక ప్రాతిపదికన సరిదిద్ది సరిపెట్టుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వపు నిర్లక్ష్యపు వైఖరి కారణంగా ప్రజలు ప్రమాద బారిన పడి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడిం దన్నారు. కల్వర్టు పనులకు సంబంధించి అధికారులు ఆగస్టు నెలలో అంచనాలు పంపించినా, కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఆమోదం ఇవ్వలే దన్నారు. చం దబాబు ప్రభుత్వం మంచి ప్రభుత్వమా ప్రజలను ముంచే ప్రభు త్వమాఅని ప్రజ లు ఆలోచన చేస్తున్నారని, పత్రికల్లో ప్రమాదం సంభవిస్తుందని హెచ్చరి ంచి నా, చెత్తాచెదారంతో కప్పిపుచ్చారు తప్ప, సోమిరెడ్డి పట్టించుకున్న పాపాన పోలే దు అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి దోపిడీ తప్ప, ప్రజలకు అవ సం మైన ఒక్కటి కూడా శాశ్వతంగా నిలిచేపోయే పని చేయలేదని తెలిపారు. సోమి రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఏమీ చేయలేక మా పై విమర్శలు చేస్తున్నాడన్నారు. దేగపూడి ఎస్టీ కాలనీకి సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు లాంటి శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. మహానేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో పొదలకూరు పట్టణానికి ఏర్పాటు చేసిన త్రాగు నీటి పైప్ లైన్‌కు అదనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వేసిన మరో పైప్ లైన్ ఇవిగో సాక్ష్యాలుగా మన కళ్ల ముందు నిలుస్తున్నాయన్నారు. దశాబ్దాలుగా ఆయకట్టులో లేని పొలాలకు నీటి సమస్యను పరిష్కరించి, కండలేరు నీటిపై స్థానికులకు హక్కును కల్పించి, సాగునీటిని శాశ్వతంగా అందించాం .గ్రామాలలో పెండింగ్ లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూశామన్నారు. పేదల అనుభవంలో ఉండే ప్రభుత్వ భూములను పార్టీలకతీతంగా అసైన్డ్ పట్టాలు అందించామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, అసైన్డ్ పట్టాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అందించి, అండగా నిలిచామన్నారు. సోమిరెడ్డికి సంపాదన పిచ్చి తప్ప, ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి పట్టదన్నారు. సోమిరెడ్డి, సోమిరెడ్డి కొడుకు నిద్రలేస్తే సూరాయపాళెం, విరువూరు రీచ్‌లలో దోచుకుతినడం తప్ప, వేరే ఆలోచన చేయడం లేదన్నారు. మీ ఇంటి బిడ్డగా, నా కుటుంబంగా భావించే సర్వేపల్లి ప్రజల మీద ప్రేమాభిమానాలు నాకు ఉంటాయి తప్ప, సవితి ప్రేమ చూపించే సోమిరెడ్డికి ఎన్నడూ ఉండదని అందరూ గ్రహించాలన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా, ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రస్తావిస్తూ, సమస్య పరిష్కారానికి నిరంతరం దోహదపడుతానన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలపై పోరాటం చేసైన సరే, శాశ్వత పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు.

## నారుమడులు ఎండుతున్నాయి! నీరివ్వండి మహాప్రభో !!

**జలదంకి, నవంబర్ 20 ,ప్రభాతవార్త :** జలదంకి మండలంలో అన్నదాతలు బావురుమంటున్నారు. నారుమడులు ఎండుముఖంపట్టి వాటిని రక్షించుకునే మార్గంలేక లబోదిబోమంటున్నారు. వర్షాలు వెనక్కి తీయడంతో పరిస్థితిపై ఆందోళనచెందుతున్నారు. సోమశిల జలాలపై పెట్టుకున్న ఆశలు ఆశాఖ అదికారులు పాలకులు తీసుకున్న అనాలోచిన నిర్ణయాలతో తమకు టెన్షన్ కలిగిస్తుందని లబోదిబో మంటున్నారు. ఎందుకంటే అక్టోబర్ ఆఖరున, అలాగే నవంబర్ మొదటివారంలో పోసిన నారుమడులు ప్రస్తుతం వేత దశలో వున్నాయి. ఈతరుణంలో దుక్కిలు సిద్దంచేసుకొని నారేతలకు సిద్దమవ్వాల్సిన సమయంలో సాగునీటి కొరత ఏర్పడివుంది. చెరువులకింద ఆయకట్టుకు ఎలాంటి డొకాలేకపోగ కావలి కాలువను నమ్ముకొని నారుమడులు పోసిన రైతులు అల్లాడిపోతున్నారు. ఈనెలలో పుష్కలంగ సోమశిల జలాలు చినక్రాక బ్యాలన్సింగ్ రిజర్‌వాయర్‌నుంచి మేజర్, మైనర్‌కాలువలగుండ గలగల పారాల్సిన అదునులో తాము నోరెళ్ళబెట్టాల్సి వచ్చిందని కర్షకులు అదికారుల తీరును ఎండగడుతున్నారు. ఎందుకంటే జుల్లై, ఆగష్టు మాసాలలో కాలువల పూడికతీత పనులు చేపట్టాల్సిన భాద్యతగలవారు నవంబర్ చివరివారంలో పూడికతీత అంటు నీరు ఆపివేయడం ఎంతవరకు కరక్టో ఎరుకని అంటున్నారు. ఈతీరు ఏవిందగ రైతుకు క్షేమమో ఉదయగిరి, కావలి ఎంఎల్ఏలు చెప్పాలని అందరు ప్రశ్నిస్తున్నారు. అసలు ఖరీఫ్ సీజన్‌లో మొన్నటిదాక సోమశిల జలాలను విడుదల చేసిన సందర్భంలో ఎక్కడ ఎటువంటి ఆటంకంలేకుండ చివరి ఆయకట్టువరకు పారిన నీరు ప్రస్తుతం ఏఆటంకం కలిగిందని పూడికతీత పనులు చేపట్టారని కాలువలకింద ఆయకట్టు కర్షకులు అంటున్నారు. నారుమడులు ఎండిన తరువాత, లేద ముదిరిన అనంతరం నీరిచ్చిన ఉపయోగమేంటని పెదవివిరుస్తున్నారు. మంగళ, బుదవారాలలో నీరు వదులుతున్నారన్న ప్రచారం జరుగగ పాపం రైతాంగ ఆశపడి పలువురు నాయకుల్ని, అదికారుల్ని వాకబుచేసే పనిలో పడ్డారు. అయితే చావుకబురు చల్లగ చెప్పినట్టు రేపు శని, ఆదివారాలలో ఎంఎల్ఏల చేత విడుదల చేయించాలని తాము ప్లాన్‌చేశామని అదికారులు సెలవిచ్చారని దీంతో రైతులు ఏంచేయాలో పాలుపోక దిగాలు పడివున్నారు. అదికారులు నిజంగ రైతు క్షేమమే కోరుకుంటుంటే ఎలాంటి ముహూర్తాలు లేకుండ వెంటనే సాగునీరు విడుదలచేస్తే తమనారుమడులను రక్షించినవారౌతారని ఫలితంగ నాట్లు సకాలంలో వేసుకొని సంతోషంగ వుంటామని అందరు చేతులెత్తి దండంపెడుతున్నారు.

## రామతీర్థంలో పొలం పిలుస్తుంది

**విడవలూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :** రామతీర్థం, రామచంద్రపురం గ్రామంలో పొలంపిస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ సీజన్లో పంట నమోదు చేసిన వారి వివరాల జాబితాను ప్రదర్శించి రైతులందరూ సరిచూసుకొని తప్పిదాలు ఉంటే గ్రీవెన్స్లో సంబంధిత విఏఏ లకు అందజేయాలని కోరారు. నారు పోసుకునే రైతులందరూ తప్పనిసరిగా విత్తన శుద్ధి పాటించాలని సూచించారు. అనంతరం రైతులకు యూరియా కార్డులు అందజేసి యూరియా పంపిణీ చేశారు. వి ఏ ఏ , ప్రత్యూష, భువన, రైతులు పాల్గొన్నారు.

## ముగిసిని గ్రంధాలయ వారోత్సవాలు



**మనుబోలు నవంబర్ 20 ప్రభాతవార్త :** 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలు గురువారం నాడు ముగిశాయి. మనుబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి .అమూల్య కుమారి అధ్యక్షతన వారోత్స వాల ముగింపు కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన చిత్ర లేఖనం వకృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్దిని విద్యార్ధులకు ప్రధమ ద్వితీయ, ద్వితీయ, తృతయ బహుమతులు అందజేశారు. అనంతరం మనుబోలు గ్రం ధాలయ శాఖాధికారి వాసిలి అరుణ్ కుమార్ మాట్లాడుతు వారం రోజుపాటు నిర్వహించిన వారోత్స వాలకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్ మల్లికార్జునరావు,ఎం. వెంకటసుబ్బయ్య, పాఠశాల లైబ్రరియన్ కె.వాణి తదితరులు పాల్గోన్నారు.

## కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన



**బుచ్చి నవంబర్ 20 ప్రభాతవార్త ::** మెడికల్ కాలేజిల ప్రవేటికరణను వ్యతిరేకిస్తు కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు , నాలుగోవవార్డు ఇంచార్జి బట్టాపాల్ విల్సన్,డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటి జిల్లా సభ్యు లు,ఎస్సిసెల్ అధ్యక్షురాలు బట్టా ప్రవల్లిక తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి సూచనలతో టౌన్ అధ్యక్షులు షేక్.షాహుల్, రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్రెడ్డి, ఇస్కపాళెం నాయకులు కోడూరు మదుసూదన్రెడ్డి సహకారంతో నాలుగోవవార్డులో నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అన్నారు. చంద్రబా బునాయుడు స్వార్దంతో మెడికల్ కాలేజిలు ప్రవేటికరణకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బత్తిన శ్రీనివాసులు, పర్రి దయాకర్, దూపాటి మల్లి, సుధీర్,కుప్పపవన్, నాగేంద్ర, అనిల్ మరియు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం




**నెల్లూరు సిటీ, నవంబర్ 20, ప్రభాతవార్త :** నెల్లూరులోని దర్గామిట్ట జడ్పి హైస్కూల్ నందు అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్స వం వేడుకలు గురువారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిక అధికారిణి బి. హేనా సుజన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్స వం పురస్కరించుకుని పిల్లలందరికీ ఎంతో ముఖ్యమైన రోజు అని చిన్నారులు సమాజానికి, దేశానికి విలువైన సంపదని, భావి పౌరులైన వీరి భద్రత, సంరక్షణ, అభివృద్ధికి అందరూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. బాల్యం ఆనందంగా సాగేలా చర్యలు తీసుకోవడంతోపాటు పిల్లల్లో నేర్చుకోవాలి, ఎదగాలనే తపన కలిగించే వాతావరణాన్ని కల్పించాలన్నారు. ప్రభుత్వాలతో సహా ప్రతి ఒక్కరూ బాలల సంక్షేమానికి పెద్దపీట వేయాలనే లక్ష్యంతో ఏటా నవంబరు 20న అంతర్జాతీయ బాలల హక్కుల నిర్వహిస్తారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పిల్లలు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వారికి ఉన్న హక్కుల గురించి సమాజానికి తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు నేటికీ విద్య, ఆరోగ్యం, ఆనందమయ జీవితాన్ని పొందడంలో తమ హక్కులను కోల్పోతున్నట్లు యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్ (యునిసెఫ్) వెల్లడించిందన్నారు. ముఖ్యంగా బాలికలు తమ హక్కులను పొందలేకపోతున్నారని పేర్కొంది. పిల్లలపై జరుగుతున్న అకృత్యాల గురించి అందరూ అవగాహన కలిగి వాటిని ఎదుర్కొనే లాగా తయారవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీధర్, డిడి సోషల్ వెల్ఫేర్ శోభారాణి, బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ టి మాధవి, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి సురేష్, లేబర్ డిపార్ట్మెంట్ నుండి వెంకటేశ్వర్లు, ఏహెచ్టియు, ఏఎస్ఐ సతీష్, సిజెడబ్ల్యుఎస్ ఎన్జీవో డైరెక్టర్ ఐ. శ్రీనివాసరావు, స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణారెడ్డి అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్స వం సంబంధించి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెప్మా ద్వారా ఓఎన్డిసి మై స్టోర్ ప్రోడక్ట్ డెలివరి



**నెల్లూరు సిటీ, నవంబర్ 20, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కావలి మున్సి పాలిటీలో స్వయం సహాయక సభ్యులు స్వంతంగా తాయారు చేసిన లేదా హోల్ సెల్ వ్యాపారం చేసిన వస్తువులను ఓఎన్డిసి మై స్టోర్ ఆన్లైన్ ప్లాట్ ఫాం నందు ఆన్ బోర్డింగ్ 90 రకాల వస్తువులను డెలివరి చేసామని సిఎంఎం జె. భారతి తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ వస్తువులను బయట వారు, సంఘ సభ్యులు ఆర్డర్లు పెటుకుంటూ వుంటారు. మున్సి పాలిటీలో ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి 756 ఆర్డర్లు రావడం జరుగుతుందన్నారు. వీటికిగాను తయారీ దారులకు మొత్తం మెప్మా ద్వారా 47450 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. టిఈ మార్కెటింగ్ బి. కాంతయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త అను నినాదంలో భాగంగా మెప్మాలో వున్న స్వయం సహాయక సభ్యులకు ఆర్థిక తోడ్పాటుగా ఓఎన్డిసి మై స్టోర్ ఆన్లైన్ ప్లాట్ ఫాం వుంది. అందువల్ల పొదుపు సభ్యులు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. గనుక అందరు కూడా ఈ అవకాశమును ఉపయోగించు కొని ఆర్థికంగా అభివృద్ధి చెందవలసిందిగా కోరారు. ఇప్పటి వరకు పట్టణంలో మెప్మా సభ్యులు తయారు చేసిన అగరాబత్తి, పసుపు, కారం, మసాలా పొడులు, చీరలు, జ్యూట్ బ్యాగులు, ఊరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్స్, ఇమిటేషన్ జ్యూలరీ, స్టీల్ ఎస్సిఆర్యుబిబిఏఆర్ఎస్ వస్తువులు ఓఎన్డిసి మై స్టోర్ ఆన్లైన్ ప్లాట్ ఫాం లో ఆన్ బోర్డింగ్ చేసామన్నారు. మెప్మా సభ్యులు, బయట వారు అందరు ఆర్డర్లు పెట్టేకునే విధంగా ప్రోత్సా హించడం జరుగుతుంది. తద్వారా తయారీ దారులుగా వున్న మెప్మా సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు అరుణ, సునీత, ప్రసన్న, ప్రతాప్, పట్టణ సమాఖ్య అధ్యక్షులు సమాఖ్య ఆర్పిలు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణలో భాగమైన ఆచార్య ఎన్జీ

## రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వెంకటేశ్వర కళాశాల విద్యార్థులు



**ఇందుకూరుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :** ఆచార్య ఎన్జీరంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయం వెంక టేశ్వర వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం బీ ఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు ఇందుకూరుపేట మండలంలోని పున్నూరు గ్రామంలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. జాతీయ సేవా పథకంలో భాగంగా ఇందుకూరుపేట మండలం పున్నూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుసూదన్, ఏ.రాజేష్, వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు వలేటివారిపాలెం విద్యార్థులు



**వలేటివారిపాలెం నవంబరు 20, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం హైస్కూలు విద్యార్థులు ఈ ఏడాది రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహి ంచిన పోటీలలో ఈ ఎంపిక జరగడం గమనార్హం .ఈ నెల 18న పాకల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరిగిన జిల్లా ఖో. ఖో పోటీలలో 17 సం॥ విభాగంలో చప్పిడి అశ్విత, 14 సం॥ విభాగలో చొప్పర లోకేష్,,ఈర్ల పూజిత ఎంపికయ్యారు.అదేవిధంగా 19న కనిగిరి నియోజకవర్గం కంచర్లవారిపల్లిలో జరిగిన జిల్లా కబడ్డి సెలక్షన్స్ నందు 17 సం॥ విభాగంలో మర్రి మని విష్ణు, 14 సం॥ విభాగంలో గూడూరు సంతోష్ ఎంపికైనారు.వీరు కర్నూల్, మచిలీపట్నంలో జరగబోవు రాష్ట్రస్థాయి ఖో. ఖో,, కబడ్డీ పోటీలలో పాల్గొంటారు.క్రీడల్లో రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చిన సదరు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీఎన్ కమల్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందించారు.ఉజ్వల భవిష్యత్ను ఆకాంక్షించారు.క్రీడలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పీడీ కె.ఐజాక్ను పలువురు అభినందించారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, నవంబం20 ప్రభాతవార్త :** కోవూరులో జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరి హిమవతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న దువ్వూరు



**ఇందుకూరుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా ఇందుకూరుపేట మండలంలోని మైపాడులో వెలసి ఉన్న శ్రీ అన్నపూర్ణాదేవి సమేత ప్రసన్న విశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి పుంజుల సేవ, లక్ష ద్వీపోత్స వ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ కుమార్రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చరణ మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పుంజుల సేవలో పాల్గొన్నారు. అనంతరం లక్షద్వీపం వెలిగించి దీపధ్వజారోహన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కనుపూరు సులోచనమ్మ, ఆలయ ఈవో తాత శ్రీనివాసరావు, మాజీ ఆలయ ఛైర్మన్ కనుపూరు సురేంద్ర, మత్స్యకార నాయకులు పామంజి నరసింహ, ఎంపీటీసీ సభ్యులు గంపల సుబ్రహ్మణ్యం, శ్రీచాముండేశ్వరి అమ్మవారి ఆలయ ఛైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, అమ్మ హెచ్చరి అధినేత దుగ్గా శంకర్రెడ్డి, ట్రస్టు బోర్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## 22న ఉపాధి హామీ జాబ్ కార్డులపై ప్రత్యేక గ్రామ సభలు

**తోటపల్లి గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్మ్జిఎన్ఆర్ఈజిఏ) పరిధిలో జాబ్ కార్డులపై ఇటీవల చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో, మండలంలోని అన్ని 22 గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక గ్రామ సభలను 22న నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి కె. వెంకటేశ్వరరావు తెలిపారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సూచనల మేరకు తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం గ్రామ సభల సమయాన్ని పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులతో చర్చించి ఖరారు చేయాలని సూచించారు. ఇటీవలి కాలంలో వివిధ కారణాలతో తొలగింపబడిన ఉపాధి హామీ జాబ్ కార్డుల జాబితాను సంబంధిత గ్రామ పంచాయితీలకు పంపించినట్లు అన్నారు. ఆ జాబితాలను గ్రామ సభల్లో చదివి వినిపించడమే కాకుండా, పంచాయితీ పరిధిలోని మూడు ప్రధాన ప్రదేశాల్లో ప్రదర్శించాల్సిందిగా పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ సభలకు ఉపాధి హామీ కూలీలు తప్పక హాజరుకావాలని, కూలీలు వ్యక్తం చేసే అభ్యంతరాలు, అభ్యర్థనలను తీర్మానరూపంలో ఆమోదించి, నవంబర్ 23 నాటికి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి పంపించాలని ఎంపీడీవో సూచించారు. గ్రామ సభల నిర్వహణలో క్షేత్ర సహాయకులు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయం సాధించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీడీవో ఆదేశించారు.

## కోఆపరేటీవ్ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ సంఘానికి ఎక్సలెన్సీ అవార్డు




**ఇందుకూరుపేట, నవంబర్20, ప్రభాతవార్త :** 72వ జాతీయ కోఆపరేటీవ్వారోత్స వాల ముగింపు సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం, తిక్కన భవన్ నందు జరిగిన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పరిపాలన అధ్య క్షులు, అధికారులు, కోఆపరేటీవ్ అధికారులు, సంఘ అధ్యక్షులు, పరిపాలకులు, పలువురు ప్రముఖులు వక్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందుకూరుపేట కోఆపరేటీవ్ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్ సంఘమునకు ఎక్స లెన్సీ అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా ఛైర్పర్స న్ గండవరపు అమర్నాథ్రెడ్డికి ప్రధానం చేయడం జరిగింది.

## ఈదూరు గ్రంథాలయానికి మాత్రం వారోత్సవాలు అందని ద్రాక్ష!




**తోటపల్లి గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా అంతటా గ్రంథాలయ వారోత్స వాలు వైభవంగా జరుగుతుండగా తోటపల్లి గూడూరు మండలంలోని ఈదూరు గ్రామ గ్రంథాలయం మాత్రం ఇంకా తెరచాపలోనే ఉంది. ఒకప్పుడు ఈ గ్రంథాలయం పాఠకులతో కిటకిటలాడేది. డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు సహా ఎంతోమంది ఈ గ్రంథాలయాన్ని ఆధారంగా చేసుకొని ఎదిగిన వారే. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కరోనా మహమ్మారి వచ్చిన తరువాత నుండి ఈ గ్రంథాలయానికి సక్రమమైన విధులు దాదాపు నిలిచిపోయినట్లే. వారానికి రెండు రోజులు మాత్రమే తెరుస్తున్నారని, అది కూడా ఏ రోజు తెరుస్తారో ప్రజలకు తెలియని స్థితి అని పాఠకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు, విద్యార్థులు, పాఠకులు తెలిపిన వివరాల మేరకు "గ్రంథాలయం ఎప్పుడు తెరుస్తారో ఎవరికీ తెలియదు" "పుస్తకాలు తీసుకోవాలన్నా, పేపర్ చదవాలన్నా ఎప్పుడు తలుపు మూసేవుంటుంది" "జిల్లా గ్రంథాలయ సంస్థ ఎందుకు స్పందించడం లేదు?" అని మం డిపడుతున్నారు పాఠకులు. పూర్వ వైభవం ఎప్పుడు? ప్రజల ప్రశ్న పాఠకులు స్పష్టంగా చెబుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈదూరు గ్రంథాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలి.. గ్రంథాలయాన్ని ప్రతిరోజు తెరిచి, సక్రమ సిబ్బందితో నడపాలి.. లేకపోతే ఈ గ్రామ జ్ఞానభాండారం పూర్తిగా మూతపడే పరిస్థితి వస్తుంది" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– అధికారుల దృష్టికి రావాలిసిన అంశం** జిల్లాలోని ప్రతి గ్రంథాలయంలో వారోత్స వాలు జరుగుతున్న సమయంలో ఒకే ఒక్క ఈదూరు గ్రంథాలయమే మూతపడినట్లుగా ఉండటం పాఠకులను తీవ్రంగా కుదిపేస్తోంది. స్థానికులు ఆశిస్తున్నది ఒక్కటే త్వరలోనే ఈగ్రంథాలయం తిరిగి క్రమబద్ధంగా తెరచాలి". జిల్లా గ్రంథాలయ సంస్థ, సంబంధిత అధికారుల తక్షణ స్పందన కోరుతూ ఈదూరు గ్రామస్తులు ఒక్క గొంతుతో విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంగం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో 72 వ సహకార వారోత్సవాలు



**సంగం నవంబర్ 20 ప్రభాతవార్త :** సంగంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాల యంలో ఘనంగా 72 వ అఖిల భారత సహకార వారోత్స వాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్,డైరక్టర్ పిట్టు పట్టాభి రామిరెడ్డి,ఇంచార్జి సిఈఓ బాలకృష్ణా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా శ్రీనివాస్యాదవ్ మాట్లాడుతు సొసైటీని అభివృద్ధి పధంలోకి తీసుకొని వెళ్ళేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో పాల్గోన్న మండల వ్యవసాయశాఖ అధికారి శశిదర్,టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి,ఎస్ఐ రాజేష్, నీటి సంఘం అధ్యక్షులు షేక్బాబు, రాజారెడ్డి రైతులు పాల్గోన్నారు.

## ఆత్మకూరులో కోటి సంతకాల సేకరణ



**ఆత్మకూరు ,నవంబరు20ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సి పాల్టీ 14వ వార్డులో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసిపిఇ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటిసి సభ్యులు, ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ విభాగం జనరల్ సెక్రటరీ అల్లారెడ్డి ఆనంద్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్రెడ్డి, యువ నాయకుడు నోటి వినయ్కుమార్రెడ్డి, బత్తల మాలకొండయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, చీర్ల మస్తానయ్య, చిల్లూరు వెంకటరాకేష్, ఈదల మునలయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర సెక్రటరీ కొండా వెంకటేశ్వర్లు, ఖాజావలి, పర్వీన్, కల్పన, తోడేటి మణి, తాటిబోయిన సురేష్, చీర్ల శ్రీను, పిన్నిబోయిన మస్తానయ్య, బత్తల మనోజ్, సాజిద్, కప్పల పెంచలయ్య, రహీమ్, పచ్చిపాల సుబ్రమణ్యం, చెరుకూరు అనిల్, ఆది, హర్ష, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ జన్మ భగవంతుడు కల్పించిన అవకాశం



**కోవూరు, నవంబం20 ప్రభాతవార్త :** అన్ని జన్మల్లో మానవ జన్మ గొప్పదని, ఇటువంటి అవకాశం కల్పించిన భగవం తునికి ప్రతి ఒక్కరూ విధేయు లుగా ఉండాలని జ్ఞానరత్న బ్రహ్మశ్రీ జ్ఞాన చైత న్యానంద స్వామీజీ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని సత్యానంద ఆశ్రమంలో భాగవతా సప్తాహ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సప్తాహ కార్యక్రమంలో మహాత్ములు చెప్పిన ప్రతి అంశాన్ని భక్తులు పూర్తిస్థాయిలో అనుసరించుకుని వాటిని తప్పక ఆచరించాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బతికిన నాలుగు రోజులు ప్రతి ఒక్కరూ శ్రీ కృష్ణ పరమాత్మ భాగవతాన్ని చక్కగా చదవాలి, ఆచరించాలని తెలియజేశారన్నారు.భాగవతంలో పోతనమాత్యుడు చెప్పిన ప్రతి విషయాన్ని పూర్తిస్తాయిలో ఆకళింపు చేసుకోవాలన్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామీజీ మాట్లాడుతూ ఈ సప్తాహంలో చెప్పిన ప్రతి విషయాన్ని తప్పక ఆచరించాలని భక్తులకు తెలియజేశారు. భగవంతుడు సర్వాంతర్యామి అని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పురుషోత్తమ తీర్థ స్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, ఆస్థాన పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

నా క్రయంటు అయిన బొర్రు విజయమ్మ భర్త మస్తానయ్య, బుచ్చిరెడ్డిపాళెం మండలం మినగల్లు గ్రామములోని పొలమునకు సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్ డాక్యుమెంట్స్ మరియు దానికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ 1787/2025, 1788/2025, 1845/2025, 2149/2004 మరియు 418/1990 తేది. 13.11.2025న బుచ్చిరెడ్డిపాళెం లోని బస్టాండ్ సెంటర్లో జెరాక్స్ తీయుటకు పోగా అక్కడ పోయినవి. ఈ పొలమునకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ ఎవ్వరికైనను దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించగలరు.

బొర్రు విజయమ్మ, సెల్: 6302376534

## 24 నుంచి కరువుపని ఎంపికకు గ్రామసభలు

**కందుకూరు నవంబరు 20ప్రభాతవార్త :** 2026-27 ఏడాదికి గానూ ఉపాధిహామీపధకం కింద నూతన పనులు గుర్తింపు నిమిత్తం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు స్దానిక ఎంపీడీవో రత్నజ్యోతి తెలిపారు.ఈ సభల్లో కొత్తపనులు గుర్తించి అంచనాలు తయారుచేస్తారని ఆమె వివరించారు. 24 నుంచి 29వరకు నిర్వహించే ఆయా గ్రామాల్లో సంబందిత పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్, ఉపాధిపథకం సిబ్బంది హాజరుకావాలని ఆమె సూచించారు. ఈ నెల 24న జిల్లెళ్లమూడి, కమ్మవారి పాలెం, బలిజపాలెం కొండముదుసుపాలెం,,25న మాచవరం,మహదేవపురం,మేకపాడు,,26న ఒగూరు, పందలపాడు,దొండపాడు,శ్రీరంగరాజుపురం,, 27న విక్కిరాలపేట, పలుకూరు, అనంతసాగరం, కంచర గుంట .28న కొండికందుకూరు కోవూరు, 29న మోపాడు నరిశెట్టివారిపాలెంలో గ్రామసభలు నిర్వహిం చనున్నట్లు ఎంపీడీవో రత్నజ్యోతి తెలిపారు.

## వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి



**వింజమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం నుండి తక్కువ వేతనంతో పని చేస్తున్న వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని వీఆర్ఏల సంఘం అధ్యక్షులు ఎస్కే ఖాదర్ భాషా కోరారు. గురువారం వీఆర్ఏలు వారి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేల్ అమలు చేసి జీతాలు పెంచాలన్నారు. అర్హత ఉన్న వీఆర్ఏలను వీఆర్వోగా రికార్డు అసిస్టెంట్గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఏళ్ల తరబడి నామినేగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలన్నారు. అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం నుండి 70 శాతం పెంచాలన్నారు. వీఆర్ఏల అక్రమ నైటు డ్యూటీలను అటెండర్ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. రీ సర్వే పేరుతో వీఆర్ఏలను ఇతర గ్రామాలలో విధించిన డ్యూటీలను తొలగించాలన్నారు. ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థలో 19 359 మంది రెవెన్యూ సహాయకులుగా సుదీర్ఘకాలం తక్కువ వేతనంతో పని చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులకు, ప్రజలకు మధ్య ప్రధాన పాత్రలను గ్రామ సహాయకులు చేస్తున్నారన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులు పార్ట్ టైం ఉద్యోగులు అయినా రాత్రి పగలు తేడా లేకుండా పని చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వీఆర్ఏలకు తీవ్ర అన్యాయం చేసిందని, ఒక్క రూపాయలు కూడా వేతనం పెంచకపోవడం, డీఏని కూడా ఉపసంహరించి రికవరీ చేశారన్నారు. ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కే.రాంబాబు, బి.సుందరయ్య, జి.నరసింహులు, కే.అంకయ్య, కే.లక్ష్మయ్య, ఎస్కే షరీఫ్, జి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు



**వింజమూరు, నవంబర్20, ప్రభాతవార్త :** గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలని వీటిని విద్యార్థులు, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి పేర్కొన్నారు. గురువారం 58వ జాతీయ గ్రంధాలయాల వారోత్స వాలు ముగింపు సందర్భంగా ముఖ్య అతిధులుగా తెలుగుదేశం పార్టీ మండల కమిటీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి సర్పంచ్ సృజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మద్దూరి రాజగోపాల్రెడ్డి హాజయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుతం డిజిటల్ గ్రంధాలయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సామూహిక స్వీయ పఠనం చేయాలన్నారు. గతంలో విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగపరుచుకుని ఎంతో ఉన్నత స్థితికి ఎదిగారు అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి మంచి వేదికలుగా గ్రంధాలయాలు నిలుస్తాయన్నారు. మొబైల్ ఫోన్లు పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేస్తే మంచి జ్ఞానం వస్తుందన్నారు. గతంలో ఉన్న మేధావులు మైళ్ళకొలది దూరాలలో ఉన్న గ్రంధాలయాలకు వెళ్లి విజ్ఞాన గ్రంధాలను చదివి మేధావి నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారన్నారు. అదే విధంగా వారి బాటలో విద్యార్థులు ప్రతి రోజు క్రమం తప్పకుండా గ్రంధాలయంకి వచ్చి విజ్ఞాన దాయకమైన పుస్తకాలను చదవాలన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకుని విలువలు కలిగిన భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలకు సంబంధించి విజేతలకు బహుమతులు ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దాసరి ప్రసాద్, పీఈటీ మాచర్ల సుమలత, మల్లిఖార్జున, అంజయ్య, రాయుడు, ఏగినేని శ్రీనివాస నాయుడు తదితరులు ఉన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకంతో రైతన్నలలో హర్షం



**వింజమూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలతో రైతన్నలలో హర్షం వ్యక్తమవుతోందని సొసైటీ ఛైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన పథకం ద్వారా ఒక్కో రైతులకు రూ.7వేలు పొందడంతో సంతోషంగా ఉందన్నారు. వింజమూరు మండలంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 4889 మంది రైతులకు 5 వేల రూపాయలు రెండు కోట్ల 44 లక్షల 45 వేల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే పీఎం కిసాన్ పథకం ద్వారా నాలుగు వేల పద్దెనిమిది మంది రైతులకు రూ.2వేలు వంతున 80,36,000 రూపాయలను రైతులకు అందించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఒక్కో రైతుకు రూ.7వేలు అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతన్నల పక్షపాతిగా వారి అభ్యున్నత కోసం అనేక కార్యక్రమాలలో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం నియోజకవర్గ అభివృద్దితో పాటు రైతన్నల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు.

## పౌరసరఫరాల గోదామును తనిఖీ చేసిన ఆర్డీవో



**వింజమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త :** వింజమూరులోని పౌరసరఫరాల గోదామును కావలి ఆర్డీవో టి.సన్నీ వంశీ కృష్ణ తనిఖీ చేశారు. నెల వారి తనిఖీలలో భాగం గా ఈ తనిఖీని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గోదా ము లోని సరుకు నిల్వ రికార్డులను పరిశీలించి ఏఏ సరు కు ఎంత నిల్వ ఉందో పరిశీలించారు. ము ందుగా తహసీల్దార్ కార్యాలయంలోని ప్రజా విజ్ఞప్తుల సందర్భంగా ప్రజలు అందించిన దరఖాస్తులు ఎన్ని పెండింగ్లో ఉన్నా యో అవి పరిశీలించి వెంటనే పరిశీలించాలని ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ఎం హమీద్, డిప్యూటీ తహసీల్దార్ ఓబయ్య, గోదాం డీడీ కార్యాలయం సిబ్బంది, గోదాము సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వలేటివారిపాలెంలో ఎరువుల షాపు తనిఖీ



**వలేటివారిపాలెం నవంబరు 20 ప్రభాతవార్త :** వలేటివారిపాలెం గ్రామంలోని హరితపుత్ర వెజిటల్ అండ్ మిల్లెట్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఎరువుల షాప్ను గురువారం మండల వ్యవసాయఅధికారి కే.వి శేషారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ఓ ఫారం సరిగ్గా లేని మరియు అనుమతిలేని గోదాములో ఉంచిన మూడు కంపెనీల 36.09 మెట్రిక్ టన్నుల డి.ఏ.పి, అమ్మోనియం సల్ఫేట్, యూరియా ఎస్.ఎస్ పి సంబంధించి 4,25,480 రూపాయల విలువ గల ఎరువులను నిలుపుదల చేసారు. అంతే కాకుండా మండలంలోని అన్ని ఎరువుల దుకాణధారులకు ఎరువుల,పురుగుమందులకు సంబంధించిన ధరల పట్టికను ఏరోజుకారోజుక దుకాణంలో ప్రదర్శించవల్సిందిగా, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ లను రద్దుచేసి చట్టప్రకారం చర్యలకు సిఫార్సు చేస్తామని శేషారెడ్డి హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో మెరిసిన బుచ్చి నారాయణ విద్యార్థి

### జాతీయస్థాయి స్కేటింగ్‌కి అర్హత సాధించిన దేవేంద్రనాద్



**బుచ్చి నవంబర్ 20 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని నారాయణ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న మారంపూడి దేవేంద్రనాద్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో రోలర్ స్కేటింగ్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో స్కేటింగ్ ఈవెంట్‌లో బ్రాంజి మెడల్ (కాంశ్యపథకాన్ని) గెలుపొందాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి ఫల్ ఇస్మాయి ల్ మాట్లాడుతు రాష్ట్రస్థాయిలో కాంశ్యపథకాన్ని సాధించిన దేవేంద్రనాద్ జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించారని అన్నారు. దేవేంద్రనాద్ జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జి.ఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి,ఎంజిఎం రమణారెడ్డి, ఎ.ఒ కృష్ణమోహన్, ఉపాధ్యాయులు దేవేంద్రనాద్ తల్లిదండ్రులైన మారంపూడి జగదీష్, శ్రీచందనకు అభినందనలు తెలియజేశారు.

## తేలిన గుర్తు తెలియని శవం హిస్టరీ - హత్య చేసిన స్నేహితులు



**కోవూరు, నవంబం20 ప్రభాతవార్త :** స్నేహితులుగా ఉంటూ మద్యం సేవిం చి బాకీ విషయంలో చోటు చేసుకున్న ఘర్షణ చివరకు హత్యకు దారి తీసిం ది.గత నెల 20వతేది ఉదయం పోతి రెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన షాజ హాన్, చేజర్ల రాజా, షేక్, మస్తాన్ వలి, జ్యోతి చిన్న , వై. పెంచలయ్యలు వీరంతా స్నేహితులు. అదేరోజు అందరూ కలిసి మద్యం తాగే సమ యంలో బాకీ విషయంలో రాజా, మస్తాన్‌ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో షాజహాన్ ఇద్దరికీ సర్ది చెప్పబోగా.. రాజా , షాజహాన్‌ల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సంఘటనలో షాజహాన్ నాలుకకు రక్తగాయం కావడంతో వీరంతా ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని తిరిగి వస్తూ మరలా మద్యం సేవించారు. ఈ నేపథ్యంలో షాజహాన్ బ్లేడుతో రాజాపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో మరలా ఘర్షణ జరిగి షాజహాన్‌ను ఈ నలుగురు కలిసి తీవ్రస్థాయిలో కొట్టి తలను సిమెంట్ బల్లకు వేసి మోదడంతో షాజహాన్ అక్కడికక్కడే మృతిచెందాడు. తర్వాత అతనిని ఆటోలో ఎక్కించుకుని లక్ష్మీనారాయణపురం వద్ద నున్న వేగూరు కాలువ వద్దకు తీసుకువచ్చి బ్రతికున్నాడనే కారణంగా కర్రతో కొట్టి శవాన్ని వేగూరు కాలువలో పడవేసి అక్కడి నుంచి పారిపోయారన్నారు. మూడు రోజుల తర్వాత శవం పూర్తిగా పురుగులు పట్టి పోవ దంతో వీఆర్‌వో ఇచ్చిన సమాచారం మేరకు గుర్తు తెలియని శవంగా నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో తమ కుమారుడు కనబడడం లేదని షాజహాన్ కుటుంబ సభ్యు లు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఉత్తర్వుల మేరకు అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య సూచనలతో నెల్లూరు రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో కోవూరు సీఐ వి. సుధా కర్‌రెడ్డి నేతృత్వంలో ఈ విషయమై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టగా నలుగురు స్నేహితులే షాజహాన్‌ను చంపారని ఒప్పుకోవడంతో నలుగురిని బుధవారం సాయంత్రం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఆటోతో పాటు హత్యకు కారణమైన కర్రను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రతిభ చూపిన కోవూరు ఎస్సై కె. ముత్యాలరావు, ట్రైనీ ఎస్సై గోవర్ధనగిరి, ఏఎస్సై సత్యనారాయణ, కానిస్టేబుల్ శివకృష్ణ, మధు, సునీల్‌లను క్యాష్ రివార్డులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## కందుకూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ప్రముఖులు



**కావలి, నవంబర్ 20, ప్రభాతవార్త:** కందుకూరి ఇండస్ట్రీస్ అధినేత,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనా రాయణ 71వ జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరి గింది.ఈ సందర్భంగా పార్టీ నాయ కులు, అభి మానులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయో భిలాషులు, కందుకూరి గ్రూప్ సిబ్బంది కందు కూరి చేత కేక్ కట్ చేయించి దృశ్యాలవాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కందుకూరి వెంకట సత్యనారాయణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని పలువురు ప్రముఖులు కోరారు.కందుకూరు వెంకట సత్యనా రాయణ మాట్లాడారు పర్యావరణాన్ని కాపాడాలని మన తోటి వారితో సోదరా భావంతో మెలగాలని, అం దరూ విధులను ప్రభుత్వ పరంగా ఆచరించాలని కోరారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.శ్రీ వాసవి వాకర్స్ గ్రూప్ అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు వారి మిత్ర బృం దం,అరుణోదయ క్లాత్ మార్కెట్ ప్రెసిడెంట్ వారి సభ్యులు,చెవేరా అధినేత చెన్నా వెంకట్రా మయ్య, శుభోద యం క్లాత్ మార్కెట్ అధ్యక్షులు కందుకూరి బాబు,భా రతీయ జనతాపార్టీ జిల్లా కోశాధికారి సీవీసీసత్యం కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రీ మేచ్యూరిటీ దినోత్సవం సందర్భంగా నెలలు నిండకుండానే జన్మించే శిశువులపై అవగాహన పెరగాలి

### - మెడికవర్ హాస్పిటల్స్ నెల్లూరు డాక్టర్ ఉదయ కీర్తి



**నెల్లూరు, నవంబర్ 20, ప్రభాతవార్త -వైద్యం** ప్రపంచ ప్రీమేచ్యూరిటీ దినోత్సవం సంద ర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరులోని నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఉదయకీర్తి నెలలు నిండ కుండానే (37 వారాలకు ముందే) జన్మించేశివువుల ఆరోగ్యం,రి స్కులు, అవసరమైన వైద్య శ్రద్ద గురించి అవగాహన పెరగాలని సూచించారు. డాక్టర్ ఉయద్ కీర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యా ప్తంగా సుమారు 13 మిలియన్ల శివువులు నెలలు నిండకుండానే జ న్మిస్తున్నారు.భారతదేశంఈ సంఖ్యలో గణనీయం గా నిలుస్తోంది.ఇలాంటివారి అవయవాలు పూర్తిగా అభివృద్ది చెందకపోవడంతో పలువురు శివువులు ప్రత్యేక వైద్య సహాయం అవసరమైన పరిస్థితుల్లో ఉంటారని వివరించారు

**నెలలు నిండకుండానే జన్మించే శిశువులు సాధారణంగా ఎదుర్కొనే సమస్యలుః** శ్వాసకోశ ఇ బ్బందులు, పాలు జీర్ణం కాకపోవడం, ఇన్ఫెక్షన్లకు అధిక ప్రమాదం, మెదడు రక్తస్రావం, గుండె-కాలేయ సమస్యలు శరీర ఉష్ణోగ్రత నిలకడగా లేక పోవడం ఎదుగుదల మందగించడం, దృష్టి- విని కిడి సమస్యలు వంటి దీర్ఘకాల ఇబ్బందులు కూడా ఉండే అవకాశం. ఇలాంటి శిశువుల ప్రాణాలను కాపాడడంలో అత్యాధునిక ఎన్ఐసీయు సదు పాయాలు, వెంటనే ఇచ్చే చికిత్స, నిపుణుల పర్యవేక్షణ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

నెలలు నిండ కుండానే జననాన్ని తగ్గించ దానికి, పుట్టిన తర్వాత శివువు లను రక్షించడానికి **డాక్టర్ ఉదయ కీర్తి సూచనలుః** గర్భిణీలు పోషకాహారం, ఐరన్- పోలిక్ యాసిడ్ పద్దతిగా తీసుకో వాలి, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ సమ స్యలు ఉన్నవారు నిరంతర వైద్య పర్యవేక్షణ లో ఉండాలి.

గర్భధారణ సమయంలో ఒత్తిడి, పొగ త్రాగడం, మద్యం వంటి హానికర అలవాట్లను పూర్తిగా నివారించాలి, ప్రమాదగర్భి ణీలు ఎన్ఐసీ యు ఉన్న ఆసుపత్రిలోనే ప్రసవం చేయించు కోవాలి,పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, శిశువు ఆరోగ్యానికి చాలా కీలకమైన కంగారు మదర్ కేర్ అందించడం, దృష్టి వినికిడి పరీక్షలు సమయానికి చేయించడం శిశు వైద్యుల సలహా మేరకు టీకాలు వేయించుకోవడం, నెలలు నిండ కుండానే జన్మిం చే ప్రతి శిశువుకు సమయానికి శ్రద్ద,అత్యుత్తమ చికిత్స,కుటుంబ మద్దతు అందితే వారు ఆరోగ్య కరమైన భవిష్యత్తు సాధించగలరు అని డాక్టర్ ఉదయ్ కీర్తి సూచించారు.

## రమణమూర్తికి ఉత్తమ సీఈఓ అవార్డు జిల్లా కలెక్టర్ చేత సత్కారం




**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 20, ప్రభాతవార్త :** అఖిలభారత సహకార వారోత్స వాల ముగింపు సందర్భంగా నెల్లూరులోని కలెక్టర్ కార్యాలయంలో తిక్కన భవనంలో జరిగిన కార్యక్రమంలో తోటపల్లి గూడూరు మండలంలోని పేదూరు ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ముఖ్య కార్యని ర్వాహణాధికారి పి.వి. రమణమూర్తికి ఉత్త మ సీఈఓ అవార్డు అందజేశారు. జిల్లాలో సహకార వ్యవస్థ బలోపేతానికి, రైతులకు దగ్గరగా నిలిచి సేవలందించినందుకు ఈ పురస్కారం కలెక్టర్ హిమన్షు శుక్ల చేత అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖాధికారి గురప్ప, జిల్లా సహకార వ్యవహారాల అధికారి తిరుపాల్ రెడ్డి, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నిర్వాహకుడు వెంకటేశ్వరరావు, జిల్లా లీగల్ సెల్ అధికారిని వెంకటేశ్వర్లు, పలు సహకార సంఘాల సీఈఓలు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు. పేదూరు సహకార సంఘం సిబ్బంది రమణమూర్తిని అభినందిస్తూ, ఆయన నేతృత్వంలో సంఘ అభివృద్ధి మరింత పురోగమిస్తుందని పేర్కొన్నారు.

## మల్లికార్జునపురం భూ వివాదం పై విస్తృత సర్వే



**తోటపల్లి గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త** మండలంలోని ఈదురు బిట్టు-వన్ మల్లికార్జునపురం గ్రామంలో భూవి వా దాలపై ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో, గురువారం 42,44 సర్వే నంబర్లలో అధికారులచే సర్వే నిర్వ హించారు. మండల సర్వేయర్ మాట్లాడు తూ సర్వే పూర్తయ్యిందని, తాసిల్దార్‌కు పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివే దికను త్వరలో అందజేస్తామని తెలిపారు. అదే విధంగా సర్వే నంబర్లలో ప్రభుత్వానికి చెందిన భూములు ఎక్కడైనా ఆక్రమించబడి ఉన్నట్లయితే, వాటిని వెంటనే స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామస్తులకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నా జిల్లా సర్వే కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అధి కారులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే నంబర్లలో కొంతభాగం ప్రభుత్వ భూమి ఉందని, అది కొందరు రియల్ ఎస్టేట్ యజమానుల ఆధీనంలోకి వెళ్లినట్లు సమాచారం అందిందని తెలిపారు. సర్వేను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని కోరారు. ఏవైనా ఆకతవకలు చోటు చేసుకుంటే గ్రామం మొత్తంగా తీవ్రంగా వ్యతిరేకిస్తామని గ్రామ పెద్దలు హెచ్చరించారు.

## అర్హులందరికి పక్కాఇళ్లు నిర్మిస్తాం - సొంతింటి కలనెరవేరుస్తా : ఎమ్మెల్యే



**కందుకూరు నవంబరు 20ప్రభాతవార్త** పట్ట ణంలోని ఇళ్లులేని అర్హులైన పేదలందరికి పక్కా ఇళ్లకు మంజూరు చేస్తామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.ఇంటి స్థలంలేని వారిని సైతం గుర్తించి ఇంటినివేశనస్థలం మంజూ రుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయనవెల్ల డిం చారు. గురువారం పట్టణంలోన బృందావనం, కోటారెడ్డి నగర్ లోని సచివాలయాల ఆవరణల్లో పక్కాఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీచేశారు.ఈ సందర్భంగా జరిగిన బృందావనంలో జరిగిన సభ కు హౌసింగు ఏఈ సుబ్బారావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పా ల్గొ న్నారు. ఈ సందర్భంగా స్దానిక టీడీపీ నేతలు ఎస్ శ్యామ్,గ్యారా నరేష్, పాలేటి కోటేశ్వరరావులు ఎమ్మె ల్యేని సాదరంగా స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులమతవర్గ రాజకీయాలకతీతంగా అర్హు లందరికి పక్కాగృహాలు, ఇంటి నివేశనస్దలాలు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. గతంలో నివాసేతర ప్రాంతాలలో ఇళ్లు నిర్మించేందుకు ప్రతిపాదించి అబాసుపాలయ్యారని తెలిపారు. ఇంటి నిర్మాణానికి యూని ట్ ఖరీదును రూ1.8లక్షల నుంచి రూ.2.5లక్షలకు పెంచినట్లు తెలిపారు.పట్టణప్రాంతాల్లో 2సెం ట్లు,గ్రామీణప్రాంతాల్లో 3సెంట్ల స్దలాన్ని ఇంటినివేశనస్దలంగా మంజూరుచేయనున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా తొలిదశలో సొంత స్దలాలు గల 417 మందికి పక్కా గృహాలు మంజూరు పత్రాలు అందచేస్తున్నట్ల తెలిపారు.గత ప్రభుత్వహయాంలో పరిస్దితులుకి నేటి పరిస్దితులను బేరీజు వేసి వివరించారు.ఆనాడు లబ్ది దారులు బిల్లులు అందక ఇబ్బందిపడ్డారన్నారు.లబ్దిదారుల బిల్లులను దళారులే స్వాహాచేసిన విషయం గుర్తు చేశారు.ప్రస్తుతం ఇసుక కేవలం రూ.1200లకే లబ్దిదారుడుకి అందుతున్నారు. సుపరిపాలనాదక్షుడైన ము ఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో లబ్దిదారులకే నేరుగా 4దశల్లో బిల్లుచెల్లించనున్నట్లు తెలిపారు.గతంలో ఉన్న ఇంటి బిల్లుల బకాయిని సైతం లబ్దిదారులకు చెల్లించినట్లు తెలిపారు.హౌసింగు ఈఈ ఎస్ మాధవరావు మాట్లాడుతూ ఇప్పటికే వివిద దశల్లోనిర్మించుకున్న గృహాలను సైతం పరిగణనలోకి తీసుకుంటామన్నారు.తెదేపా నాయకులు దామా మల్లేశ్వరరావు పక్కాఇళ్లు మంజూరు విషయంలో గత ప్రభుత్వంలో నెలకొన్న అవినీతిని ప్రస్తుత పరిస్దితిని క్లుప్తంగా స్పష్టంగా వివరించారు.తహసిల్దార్ లావణ్య మాట్లాడుతూ ఒకసారి మంజూరైన ఇంటి పట్టాలు 30సం॥ల వరకు పనిచేసాస్తయన్నారు.కావున అమ్ముకోవ ద్దన్నారు. మునిసిపల్ కమీషనర్ కె.అనూషా, డీఈ నారాయణ, తెదేపా నాయకులు వడ్లమూడి సురేష్,ఉన్నం వీరాస్వామి,మాదాల మాల్యాద్రి,రిటైర్డ్ డీఈ మురళి, గద్దం మాల కొండయ్య,పొడపాటి మాదవ, వడ్లమూడి సురేష్, ముచ్చు శ్రీను, చౌడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సభానంతరం లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందచేశారు.

## రోడ్డుపనులు సవ్యంగా చేస్తారా? లేక పనులు ఆపేస్తారా!

### రోడ్డు అధికారులు, కాంట్రాక్టరపై మండిపడ్డ కాకర్ల



**కలిగిరి, నవంబర్20, ప్రభాతవార్త;** దుత్తలూరు, కావలి జాతీయ రహదారి పనులు చేయడంలో అధికా రులు ,కాంట్రాక్టర్లు తమ చేతివాటం చూపుతున్నారని రోడ్డుపనుల విషయంలో కచ్చితమైన నామ్స్ పా టించడం లేదని ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ అసహనం వ్యక్తం చేశారు.గురువారం కలిగిరి మండలంలో ప్రజలతో కాకర్ల 'కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కలిగిరిలో జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో రోడ్డుకొలతలు ఒక్కోచోట ఒక్కోరకంగా రోడ్డు వేయడాన్ని ఎమ్మెల్యే కొలతలు వేయించి చూశారు. ఈసందర్బంగా కలిగిరి పట్టణంలో రోడ్డువెడల్పు వేస్తున్నారు.ఊరి బయట ఎంత వెడల్పుతో రోడ్డు వేస్తున్నారో వివరాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా రోడ్డు వేసే క్రమంలో అధికారులు తమ ఇష్టారీతిగా రోడ్డు వేస్తున్నారని మండిపడ్డారు. కలిగిరి టౌన్లో మొత్తం ఒకే విధంగా రోడ్డు వేయాల్సి ఉండగా మీ ఇష్టప్రకారం ఎలా వేస్తారంటూ ప్రశ్నించారు. రోడ్డువెడల్పు మొత్తం 82 అడుగులు ఉండాల్సి ఉండగా ఒక్కోచోట వ్యత్యాసాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు.కలిగిరి టౌన్లో 50 అడుగులు ఇవ్వాలని రెవిన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారని యంఎల్ఏ గుర్తు చేశారు. కానీ రోడ్డువేసే అధికారులు ఒక్కోచోట ఒక్కో రకంగా వేయడ మేమిటని ప్రశ్నించారు. జాతీయ రహదారి పనుల విషయంలో అధికారులు ఇలా పూర్తి చేసిబిల్లులు తీసుకొని వెళ్లిపోతే రేపు జరుగబోయే ప్రమాదాలకు ఎవరు భాధ్యత వహిస్తారన్నారు. రోడ్డు వెడల్పులో వ్యత్యాసాలు వహిస్తే సహించే పని లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం రోడ్డుపనులు పూర్తి చేయాలని ,చేయలేమంటే పనులు ఆపి వెళ్లిపోవాలని యంఎల్ఏ కరాకండిగా చెప్పారు. ఇదే విషయమై గ్రామ ప్రజలుకూడా యంఎల్ఏ కు అండగా నిలవడమే కాకుండా మీఇష్ట ప్రకారం రోడ్డు ఎస్తామంటే ఒప్పుకోరని ప్రజలు తిరగ బడతారన్నారు. దీనిపై డిఇ నాగిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు వెడల్పు విషయంలో అక్కడ పరిస్తితులబట్టి వేయడం, సర్దుబాటు చేసుకోవడం జరుగు తుందన్నారు. తమకు తక్కువ సమయమున్నందున రోడ్డుపనులు పూర్తి చేస్తున్నామన్నారు.కానీ రోడ్డు వేసే విషయంలో ఎమ్మెల్యే సమక్షంలోనే అధికారుల పనివిదానాన్ని ప్రజలు తప్పుబట్టారు.ఈ కార్యక్రమంలో రోడ్డు అధికారులు, కాంట్రాక్టర్లు, నాయులు బొల్లినేని వెంకట రామారావు, సిహెచ్ సుబ్బారెడ్డివై. సతీష్‌బాబు, సిఐ వెంకట నారాయణ. ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ మొలతాటి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘంకు డివిజనల్ స్థాయి అవార్డు




**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 20, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం కేంద్రంలోని కృష్ణపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంకు డివిజనల్ స్థాయి అవార్డుకు ఎంపికైందని సొసైటీ చైర్మన్ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలి పారు. గురువారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాం గణంలోని తిక్కన భవన్లో సొసైటీ చైర్మన్ పల్లం రెడ్డి రామ్మో హన్ రెడ్డికు అవార్డును జిల్లా కలెక్టర్ హిమాంశు శుక్ల అంద జేసారు. కృష్ణపట్నం సొసైటీ రైతుల సేవల్లో ఉత్తమ కనపరచడంతో అవార్డుకు ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. కృష్ణపట్నం సొసైటీకి అవార్డు రావ డంతో నాపై ఇంకా బాధ్యత పెరిగిందని సొసైటీ చైర్మన్ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

## 22న జిల్లా వ్యాప్తంగా పంచాయితీల్లో గ్రామ సభలు

### - ఉపాధి హామీ కార్మికులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

### - డ్వామా పిడి గంగాభవాని ఆదేశం



**నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 20, ప్రభాతవార్త** ఉపాధి హామీ కార్మికులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి డ్వామా పిడి గంగాభవాని అధికారులకు ఆదేశం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 22వ తేదీన నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల్లో ఒకే సారి గ్రామ సభలు నిర్వహించాలని సంబంధిత అధికారులు గ్రామాల్లో గ్రామ సభ ఏర్పాట్లను అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 22వ తేదీ శనివారం అన్నీ గ్రామ పంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించబడుతాయి. ఈ సూచనల మేరకు నెల్లూరు జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీలో ఒకేసారి గ్రామ సభల నిర్వహణకు సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయితీల ఉపాధి శ్రామికులు, గ్రామ సభలో పాల్గొని పథకంలో అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.

గ్రామ సభల్లో అందే సేవలు..

1. కొత్త జాబ్ కార్డు దరఖాస్తుల స్వీకరణ జాబ్ కార్డు కొరకు కొత్తగా దరఖాస్తులు వస్తే స్వీకరించి, మంజూరు చేయవలెను.
2. పని కొరకు దరఖాస్తుల నమోదు: ఉపాధి శ్రామికుల నుండి పని కొరకు దరఖాస్తులు స్వీకరించుట.
3. ఈకెవైసి ప్రాసెస్ కారణంగా డిలీట్ అయిన జాబ్ కార్డుల పరిశీలన. ఇటీవల ఈకెవైసి సమస్యల వల్ల రద్దు, తొలగింపు అయిన జాబ్ కార్డులు మళ్లీ పరిశీలించి, అర్హులైతే వెంటనే పునరుద్ధరణకు చర్యలు.

## విలువలతో కూడిన విద్య గ్రంథ పఠన ద్వారానే లభిస్తుంది



**కోవూరు, నవంబరు 20 ప్రభాతవార్త** : విద్యార్థి దశలో విలువలతో కూడిన విద్య గ్రంథాలయ పఠనం ద్వారా లభిస్తుందని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల సమావేశ మందిరంలో గురువారం గ్రంథాలయ వారోత్స వాల ముగింపు సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెహ్రూకు చిన్నపిల్లలంటే మహా ఇష్టమని అందుకు గానూ తన జన్మదినోత్స వాన్ని బాలల దినోత్స వంగా జరుపుకోవాలని ఆశించారన్నారు. అందుకు గానూ ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేది బాలల దినో త్స వం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక పరిజ్ఞానాన్ని పెంచడమే కాకుండా పరీక్షల్లో పోటీతత్వాన్ని పెంపొందిచేందుకు ఈ గ్రం థాలయ పఠనం ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం చేయా లని పిలుపునిచ్చారు. ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తక పనం చేయడం అలవాటు చేసుకుంటే మేదస్సు మరింత పదును పడుతుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి గ్రంథ పఠనం చేయాలని, తద్వారా వారి మేదస్సు మరింత పెరిగి పోతుందన్నారు. ప్రస్తుతం విద్యార్థులు అనేక మంది సెల్‌ఫోన్లకు బానిసలవుతున్నారని, వాటి వలన ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు. గ్రంథాలయంలో మహనీయుల చరిత్రకారుల స్వాతంత్ర్య సమరయోధుల పుస్తకాలు ఉన్నాయని, వాటి పట్ల దృష్టి పెట్టాలన్నారు.గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని సాధారణ వ్యక్తులను అసాధారణ వ్యక్తులుగా మార్చే పరిస్థితి ఒక గ్రంథాలయంలోనే ఉంటుందని పుస్తక పఠనంతో ఎంతో జ్ఞానం సంపాదించవచ్చని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు గ్రంథాలయ లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యార్థికి పుస్తక పంప్రతి ~నంకు మించిన ప్రత్యామ్నాయం లేదన్నారు. అంతే కాకుండా నిరంతర అధ్యయనం, అభ్యాసం విద్యార్థి యొక్క జీవితంలో కోరుకున్న లక్ష్యాల వైపు నడిపిస్తాయన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాఠకులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఆదినారాయణ రెడ్డికి నివాళులర్పించిన మన్నెమాల



**కావలి, నవంబర్ 20, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి స్వర్గీయ కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి 44వ వర్ధంతి కార్యక్రమం కావలి ఏరియా వైద్యశాల నందు గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మాజీ ఏఎంసీ ఛైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి పాల్గొని ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది.అనంతరం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి సుకుమార్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి యోగి క్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## నాకు హీరో, దేవుడు నా తండ్రి ఆదినారాయణ రెడ్డి

### - ఆయన చూపిన మార్గంలో పయనిస్తున్న



**కావలి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** నాకు హీరో అయిన దేవుడైన నా తండ్రి ఆదినా రా యణ రెడ్డి అని ఆయన చూపిన మార్గంలో పయనిస్తున్నానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాజీ శాసన సభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలియజేశారు .కా వలి ఏరియా వైద్యశాల నందు స్వర్గీయ కా టంరెడ్డి ఆదినారాయణ రెడ్డి 44వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆదినారా యణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనం తరం మెగా రక్తదాన శిబిరం,రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ మరియు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు నాతండ్రి ఆదినారాయణ రెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు,నా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.మా తండ్రి నేను మంచి మిత్రులుగా సన్నిహితంగా ఉండేవార మని ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రజా సేవ చేస్తూ ముందుకు వెళుతున్నానని తెలియజ ేశారు.ఆయన అభిమానులు,అనుచరులు, మిత్రులు నాకు అండగా ఉండి నా ఉన్నతికి,ఉన్నత స్థాయికి ముఖ్య కారకులు వారేనన్నారు.మా తండ్రి చూపిన మార్గంలో పయనిస్తున్నానని తన వంతు సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో సహాయం చేయడమే ధ్యేయంగా రాజకీయాల్లోకి ప్రవేశించడం జరిగిందన్నారు. ఆయన చూపిన బాటలో ఆయన చూపిన వ్యక్తుల సహాయ సహకారాలను తీసుకుంటూ వెళ్లడం జరుగు తుందని తెలియజేశారు.మా తండ్రి ఆదినారాయణ ఒడ్డి ఏ రోజు కూడా పదవులకోసం రాజకీయం కోసం పాకులాడలేదని ప్రజా సేవ చేస్తూ పేద ప్రజలకు సహాయం చేయడం జరిగిందని తెలియజేశారు. స్వర్గీయ ఆదినారాయణరెడ్డి అభిమానులు,మాజీఎమ్మెల్యే కాటంరెడ్డివిష్ణువర్ధన్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు ఘన సన్మానం లైబ్రరియన్ రాజేశ్వరి




**కొడవలూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగినవి ఈ సందర్భంగా స్థానిక మండల తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డిని వారోత్స వాలు కార్యక్రమానికి ఆహ్వానించి మర్యాద పూర్వకంగా పూల మొక్క అందజేసి శాలు వాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ విద్యార్థిని,విద్యా ర్థులకు పలు సూచనలు వివరించి తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, సచివాలయం సిబ్బంది, స్థానిక వీఆర్వో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి మురళి పాల్గొన్నారు.